

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించాలి

- కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి టౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో 246 అర్జీలు వచ్చాయి. వాటిని కలెక్టర్ స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు వ్యయప్రసాలకు ఓర్చి జిల్లాకేంద్రానికి వచ్చి ఫిర్యాదులు ఇస్తున్నారనీ, వాటిని క్షుణంగా పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. పరిష్కరించలేని సమస్యను ఫిర్యాదుదారుడికి అర్థమయ్యేలా వివరించి, వారిని సంతృప్తి పరచాలన్నాంనను. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డీఆర్వో విజయసారధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి, డీపీఓ సమత, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి, జిల్లా సహకార అధికారి కృష్ణానాయక్ పాల్గొన్నారు.

డీపీఓలో..

జిల్లా పోలీసు కార్యాలయం(డీపీఓ)లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ రత్న అర్జీలు స్వీకరించారు. 50 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్ట పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



నాటకాన్ని ప్రదర్శిస్తున్న చిన్నారులు

దేవుడు.. మనతోనే..!

పుట్టపర్తి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): విదేశీ భక్తుల క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సోమవారం స్థానిక ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. భక్తులను అలరింపజేశారు. మొదట విదేశీబాలురు నాటికను ప్రదర్శించారు. 'దేవుడు ఎక్కడో లేడనీ, మనతోనే ఉన్నారంటూ' నాటిక ద్వారా ప్రదర్శించారు. అనంతరం పాశ్చాత్య సంగీత రీతిలో పాటలు ఆలపించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా సాయికుల్వంత్ మందిరంతోపాటు ప్రశాంతి నిలయంలో ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేశారు. బుధవారం నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడానికి దేశవిదేశాల నుంచి వేలాదిమంది భక్తులు ప్రశాంతి నిలయానికి తరలివచ్చారు.



నాటికలోని సన్నివేశం

10లోగా ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

కొత్తచెరువు, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) టెన్త్, ఇంటర్ చదివే విద్యార్థులు పబ్లిక్ పరీక్ష ఫీజు జనవరి 10వ తేదీలోగా చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కిష్టప్ప సోమవారం ప్రకటనలో తెలిపారు. జనవరి 10వ తేదీ దాటితే టెన్త్‌కు రూ.500, ఇంటర్ విద్యార్థులు రూ. 1000 జరిమానాతో ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

తాళం వేసిన
ఇళ్లే టార్గెట్
ఇద్దరు నిందితుల అరెస్టు...
20 తులాల బంగారం స్వాధీనం
7



స్వాధీనం చేసుకున్న సొత్తును చూపుతున్న ఎస్పీ రత్న

ఫ్లై ఓవర్‌కు మోక్షం ఎప్పుడో..!
ఐదేళ్లుగా ఆగిపోయిన పనులు
ప్లాన్ మార్చాలని గ్రామస్థుల డిమాండ్
6



వెంటాడే కళ్లు..!

జిల్లా అంతటా పోలీసుల డ్రోన్ నిఘా



పేకాట, గంజాయి, అక్రమ మద్యం కట్టడికి సాంకేతికత వినియోగం

అటవీ ప్రాంతాల్లోనూ జల్లెడ

సరిహద్దుపై ప్రత్యేక నిఘా

పుట్టపర్తి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): అడవిలోకి వెళ్లినా.. కొండలు, గుట్టల్లో దాక్కున్నా.. చెట్ల కింద ఉన్నా.. పోలీసు కళ్లు వెంటాడుతున్నాయి. ఎక్కడికెళ్లినా డ్రోన్లు అక్కడికి వస్తున్నాయి. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నేరాల కట్టడికి పోలీసులు సాంకేతికతను వినియోగిస్తున్నారు. జిల్లాకు పొడవైన కర్ణాటక సరిహద్దు ఉంది. సమస్యాత్మక, అటవీ ప్రాతాలున్నాయి. పేకాట, మట్కా విచ్చలవిడిగా సాగుతున్నాయన్న విమర్శలున్నాయి. కర్ణాటక మద్యం, గంజాయి, మట్కా, గుట్కా అక్రమ రవాణాకు కొదవలేదు. గత ఐదేళ్లు ఎర్రచందనం రవాణాకు జిల్లా రాచమార్గంగా మారి, టన్నుల కొద్దీ జిల్లా సరిహద్దు దాటించి, రూ.వేల కోట్లు కొల్లగొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, పేకాటతోపాటు అసాంఘిక కార్యలాపాల కట్టడికి కూటమి ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టింది. ఈనేపథ్యంలోనే జిల్లాలో పేకాట, గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నియంత్రణకు పోలీసు యంత్రాంగం నిఘా పెడుతోంది. సాంకేతికతను ఉపయోగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి ఆట కట్టిస్తోంది. డ్రోన్ల సాయంతో పోలీసులు నిఘా పెడుతున్నారు. అవి తీసే చిత్రాలు, వీడియోలతో పేకాట, గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం కట్టడికి పోలీసులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే హిందూపురం, ధర్మవరం, పెనుకొండ, పుట్టపర్తి, కదిరి పోలీసు డివిజన్లలో డ్రోన్‌తో జల్లెడ పడుతున్నారు. తరచూ డ్రోన్ ఎగురవేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని పరుగులు పెట్టిస్తున్నారు.

ఎత్తుకు పైఎత్తు

జిల్లా అంతటా పేకాట విచ్చలవిడిగా సాగుతోందన్నది బహిరంగ రహస్యమే. దీనిని కట్టడి చేయడంలో కొందరు ఖాకీలు కట్టు తప్పుతున్నట్లు విమర్శలున్నాయి. పేకాట నిర్వాహకులతో ములాఖత్ అవుతూ అన్నివిధాలా సహకరిస్తున్నట్లు సమాచారం. అక్కడక్కడా పోలీసులు పేకాట కట్టడికి చర్యలు చేపడుతున్నా నిర్వహకులు ఎత్తుకు పైఎత్తు వేస్తున్నారు. పోలీసులు వెళ్లలేని ప్రాంతాల్లో జూదం నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో తాజాగా తీసుకొచ్చిన డ్రోన్ నిఘాతో వారి మాయలకు చెక్ పడుతోంది. పల్లెపట్నంలో డ్రోన్ చిత్రాలు, వీడియోల ఆధారంగా అనుమానితుల కదలికలతో తక్షణమే సాయుధ పోలీసులను పంపించి, దారులన్నీ దిగ్బంధిస్తూ పట్టేస్తున్నారు. డ్రోన్ ఎగురుతుండడాన్ని గమనించి పేకాటరాయుళ్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేవారు పరుగులు పెడుతున్నారు. తాజాగా పుట్టపర్తి సమీపంలోని అటవీ ప్రాంతాల్లో డ్రోన్ నిఘాతో పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. హిందూపురం, ధర్మవరం ప్రాంతాల్లో పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు.



హిందూపురం వద్ద డ్రోన్‌ను చూసి పరుగులు పెడుతున్న పేకాటరాయుళ్లు (ఫైల్)

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం



జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపే దిశగా డ్రోన్ నిఘా వ్యవస్థను తీసుకొచ్చాం. డ్రోన్ల చిత్రాలు, వీడియోలతో అనుమానితులను గుర్తించి, పేకాట, మట్కా, గంజాయి రవాణా, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానాన్ని కట్టడి చేస్తున్నాం. దీనిని మరింత పకడ్బందీగా అమలు చేస్తాం.

-రత్న, ఎస్పీ

మళ్లీ పొడిగింపు..!

సహకార సంఘాలకు ఇక ఎన్నికలు లేనట్లేనా..?

పర్సన్ ఇన్‌చార్జిల పాలన మరో ఆరునెలలు..

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ధర్మవరం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు పర్సన్ ఇన్‌చార్జ్‌ల పాలనను మరో ఆరునెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈనెల 21వ తేదీతో పర్సన్ ఇన్‌చార్జిల పదవీకాలం ముగిసింది. ఈ నేపథ్యంలో సొసైటీలకు ఎన్నికలు నిర్వహిస్తారన్న ప్రచారం సాగింది. లేదంటే త్రిసభ్య కమిటీలను నామినేట్ చేస్తారన్న వాదనలు వినిపించాయి. వీటన్నింటికి ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెడుతూ పర్సన్ ఇన్‌చార్జిల పాలన కొనసాగింపునకే మొగ్గుచూపింది. ఈనెల 27 నుంచి వచ్చే ఏడాది జూన్ 26వ తేదీ వరకు పొడిగించింది. ఆ మేరకు ఆయా జిల్లాల సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్లు మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 54 సహకార సంఘాలున్నాయి. వాటికి చివరగా 2013లో ఎన్నికలు నిర్వహించారు. ఆ తరువాత పొడిగించుకుంటూ వచ్చారు.

సవరించాకే ఎన్నికలు

రైతుల భాగస్వామ్యంతో సహకార సంఘాలు పనిచేయాలి. రైతులు ఓటు ద్వారా సంఘాల సభ్యులను ఎన్నుకోవాలి. రైతు ప్రయోజనాలే పరమావధిగా సొసైటీలు పనిచేయాలి. వీటన్నింటికీ గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. రైతులు, సొసైటీల మధ్య దూరం పెంచింది. ఎన్నికలు నిర్వహించకుండా దొడ్డిదారిన కమిటీలను నియమించింది. పార్టీ వ్యక్తులను నామినేషన్ పద్ధతిలో సొసైటీలకు ఎంపిక చేసింది. దీంతో సొసైటీలు పూర్తిగా రాజకీయ కేంద్రాలుగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారులకే సొసైటీల పాలనను అప్పగించింది. తద్వారా రాజకీయ జోక్యానికి చెక్ పెట్టింది. ఎన్నికలకు పాలకులు సాహసం చేయకపోవడానికి సొసైటీల ఓటర్ల జాబితాల్లో అవకతవకలే కారణమన్న వాదన వినిపిస్తోంది. గత వైసీపీ హయాంలో ఏకపక్షంగా సభ్యుల పేర్లు నమోదు చేశారన్న విమర్శలున్నాయి. వీటన్నింటినీ సరిదిద్దిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

కుంటుపడుతున్న పాలన

సహకార సంఘాలకు పాలక వర్గాలు లేకపోవడంతో పాలన కుంటుపడుతోందనే విమర్శలున్నాయి. సకాలంలో పంట రుణాలు అందే పరిస్థితులు లేక రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సి వస్తోంది. జిల్లాలోని సహకార సంఘాల్లో కంప్యూటరైజేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. దీంతో అధికారులకు సమయం కేటాయించట్లేదు. సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌చార్జ్‌లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో కీలక నిర్ణయాలు తీసుకోవడం కష్టంగా మారింది. రెండు, మూడు సంఘాలకు ఒకరే పర్సన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తుండడంతో పాలన సక్రమంగా సాగడం లేదనే విమర్శలున్నాయి.

కూటమి నాయకుల్లో నిరుత్సాహం

సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జ్‌ల పదవీకాలాన్ని మరో ఆరునెలలు పొడిగించడంతో ఇప్పట్లో సహకార సంఘాల ఎన్నికలు లేనట్లేనా అన్న ప్రశ్న వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి రాగానే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారని అందరూ భావించారు. ఒకవేళ ఎన్నికలు నిర్వహించడం ఆలస్యమైతే గత ప్రభుత్వం తరహాలోనే త్రిసభ్య కమిటీలను నియమిస్తారనీ, తమకు నామినేటెడ్ పదవులు వస్తాయని పలువురు కూటమి నాయకులు ఆశించారు. దీనికి సంబంధించి ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జ్‌ల పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారిలో కొంత నిరుత్సాహం నింపింది.

ఆదేశాలు వచ్చినమాట వాస్తవమే..

సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జిల పదవీకాలం మరో ఆరునెలలు పొడిగించిన మాట వాస్తవమే. ప్రభుత్వం ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 27 నుంచి వచ్చే ఏడాది జూన్ 26వ తేదీ వరకు పొడిగించింది.

- కృష్ణానాయక్, జిల్లా సహకార అధికారి



జిల్లా సహకార సంఘ కార్యాలయం

చెత్త ప్రభుత్వం తెచ్చిన కష్టాలు తీరుతున్నాయ్

మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరంలో వర్మీకంపోస్టు యార్డు ప్రారంభం

ధర్మవరం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): వైసీపీ చెత్త ప్రభుత్వం వల్ల వచ్చిన కష్టాలు తీరుతున్నాయని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని తుమ్మల గ్రామంలో మరమ్మతులు పూర్తయిన వర్మీకంపోస్టు యార్డును మంత్రి ప్రారంభించారు. అలాగే దాదాపు రూ.2.23 కోట్లతో మరో యార్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ధర్మవరం మున్సిపాలిటీకి సంబంధించిన వర్మీకంపోస్టు యార్డు నిరుపయోగంగా మారిందన్నారు. ప్రస్తుతం మరమ్మతులు పూర్తి చేసి, పునఃప్రారంభిస్తున్నామన్నారు. దీంతో ఏడాదిలో 40 టన్నుల దాకా సేంద్రీయ ఎరువు తయారవుతుందన్నారు. తద్వారా మున్సిపాలిటీకి రూ.14లక్షల ఆదాయం సమకూరుతుందని మంత్రి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మదుసూదన్ రెడ్డి, ఆర్డీఓ మహేశ్, కమిషనర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.



వర్మీకంపోస్టు యార్డును ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలకం మధు



జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే కందికుంట

దశాబ్దాల కల నెరవేరింది..

ఎమ్మెల్యే కందికుంట..

కృష్ణమ్మకు జలహారతి

కదిరి, డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా ద్వారా కృష్ణాజలాల రాకతో తలుపుల ప్రాంతవాసుల దశాబ్దాల కల నెరవేరిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. తలుపుల మండలంలోని కోరుగుట్టపల్లి వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువలో నీరు వచ్చిన సందర్భంగా సోమవారం ఆయన జలహారతి ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరువు ప్రాంతమైన కదిరికి కృష్ణాజలాలు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రధాన కాలువ ద్వారా కదిరి, తలుపుల, నంబులపూలకుంట మండలాలకు తాగు, సాగునీరు అందుతుందన్నారు. దశాబ్దాలుగా నీటికోసం ఈప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. వారి కల నేటికి సాకరమైందన్నారు. మండలంలోని చెరువులను నింపుతామన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చొరవతోనే ఈ ప్రాంతానికి నీరు వచ్చిందన్నారు. ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఊరినే కబ్జా చేస్తున్నారు.. కాపాడండి..

● నారసింపల్లి తండావాసుల వినతి ● కలెక్టరేట్ ముందు నిరసన

పుట్టపర్తి టౌన్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): కబ్జారాయుళ్ల బారినుంచి గ్రామాన్ని కాపాడాలంటూ బుక్కపట్నం మండలంలోని నారసింపల్లి తండా గిరిజనులు.. కలెక్టర్ టీఎస్ చేతన్‌కు మొరపెట్టుకున్నారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు తండావాసులు వచ్చారు. గ్రామం కబ్జాపై ఫిర్యాదు చేశారు. తండాలో 40 సంవత్సరాల క్రితం సర్వే నంబరు 1030-2 లెటర్‌లో ఐదెకరాల భూమిలో ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాలిచ్చిందన్నారు. అందులో వందమంది గిరిజనులు స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుని, జీవనం సాగిస్తున్నారన్నారు. ఇందులోని నాలుగెకరాల భూమిని కొత్తకోట గ్రామానికి చెందిన నగరి రాజేష్ అనే వ్యక్తికి పట్టా ఇచ్చి, వన్‌బీలో సైతం ఎక్కించారన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి బుక్కపట్నం రెవెన్యూ అధికారులు.. తమ ఊరిని మరొకరికి రాసివ్వడం ఏమిటని ప్రశ్నించారు. కబ్జాలకు అండగా నిలిచిన బుక్కపట్నం రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ముందు గిరిజనులు ఆందోళన చేశారు. వీరికి మద్దతుగా సీఐటీయూ నాయకుడు వెంకటేష్.. కలెక్టర్‌ను కలిసి, తండావాసులకు న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న నారసింపల్లి తండావాసులు

న్యూస్ బాక్స్

మున్సిపల్ టీచర్లకు కౌన్సెలింగ్

అనంతపురం విద్య, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్, నగరపాలక సంస్థ స్కూళ్లలో ఖాళీగా ఉన్న 26 పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయడానికి సోమవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించారు. అర్హులైన టీచర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మున్సిపల్ స్కూళ్ల నుంచి వచ్చిన టీచర్లకు డీఈఓ ఆఫీస్‌లో వెరిఫికేషన్ నిర్వహించారు. నగరపాలక సంస్థలో స్కూల్ అసిస్టెంట్స్ గణితం-1, ఫిజికల్ సైన్స్-1, బయాలజీ-1, సోషియల్-1 పోస్టు, పీఎస్ హెచ్‌ఎం-2, మున్సిపాలిటీల్లో స్కూల్ అసిస్టెం ట్స్ గణితం తెలుగు మీడియంలో-1, ఉర్దూ మీడియంలో -1, ఫిజికల్ సైన్స్ 2, బయాలజీ-2, సోషియల్-4, పీడీలు-5, పీఎస్ హెచ్‌ఎం-5 పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఫైనల్ సీనియారిటీ జాబితాలోని అర్హులైన ఎస్‌జీటీల్లో 1:5 నిష్పత్తిలో టీచర్లను వెరిఫికేషన్‌కు పిలిచి, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించారు. అనంతరం రాత్రివరకూ టీచర్లకు పోస్టింగ్ కోసం కౌన్సెలింగ్ నిర్వహించారు.

రాయలచెరువుకు నీటి విడుదల


నీటిని విడుదల చేస్తున్న జేసీ అశ్మిత్‌రెడ్డి

పెద్దవడుగూరు, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కదరగుట్టపల్లి రెగ్యులేటర్ ద్వారా రాయలచెరువుకు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి సోమవారం నీటిని విడుదల చేశారు. రాయలచెరువును నీటితో నింపడం వల్ల పరిసర గ్రామాల్లో భూగర్భజలాలు పెరుగుతాయని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కార్యకర్తలో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, యాడికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, చిరంజీవులు, దస్తగిరి, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

సార్..! న్యాయం చేయండి

- వైద్యమంత్రికి తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్ల వినతి

అనంతపురం టౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): 'కొన్నేళ్లుగా వైద్యశాఖలో పని చేస్తున్నాం. ఇపుడు కోర్టు ఉత్తర్వులు పేరుతో మమ్మల్ని తొలగించారు, మాకడుపు కొట్టకుండా మీరే న్యాయం చేయాలి' అని వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ ఎదుట తొలగించిన హెల్త్ అసిస్టెంట్‌లు వేడుకున్నారు. కోర్టు ఉత్తర్వులతో వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉమ్మడి జిల్లాలో 58మంది హెల్త్ అసిస్టెంట్‌లను ఈనెల 5న తొలగించారు. దీంతో సోమవారం ధర్మవరంలో మంత్రి సత్యకుమార్, టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను బాధిత హెల్త్ అసిస్టెంట్‌లు కలిశారు. వారు మాట్లాడుతూ.. 2002 నోటిఫికేషన్‌లో తాము పోటీ పరీక్షలు రాశామన్నారు. వివిధ కారణాలతో పోస్టులు భర్తీ చేయకుండా పెండింగ్‌లో పెడుతూ వచ్చారన్నారు. అయితే తాము కోర్టుకు వెళ్లి పోస్టులు తెచ్చుకొని 2016జాయిన్ అయ్యామన్నారు. ఇపుడు మళ్లీ కోర్టు ఉత్తర్వులు అంటూ మమ్మల్ని ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమన్నారు. అందరూ 50ఏళ్ల పైబడినవారే ఉన్నామని, ఉద్యోగాలనుంచి తొలగించడం వల్ల మాకుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిభ ఉన్న వారందరిని ఉద్యోగాల్లో కొనసాగించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. చట్ట ప్రకారం న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు. కార్యక్రమంలో బాధితులు అజీజ్, మురళీమోహన్, బాబాఫకృద్దీన్, మల్లికార్జున, తిమ్మప్ప, చౌడయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

తెగుళ్లతో... తంటాలు..!


టమోటా కాయలపై ఏర్పడిన మచ్చ తెగులు

- ఎన్ని మందులు పిచికారీ చేసినా తగ్గని వైనం
- నాసిరకం మందులా..? వాతావరణ ప్రభావమా...?
- పంటలను కాపాడుకోవడానికి రైతుల అవస్థలు


బూడిద, మచ్చతెగుళ్లు సోకిన బీరపంట

కళ్యాణదుర్గం/కుందుర్పి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): బోరు బావుల కింద లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతన్నలను తెగుళ్ల బెడద వీడిస్తోంది. ఎన్ని మందులు పిచికారి చేసినా తెగుళ్లు తగ్గడం లేదు. దీంతో అన్నదాతలు ఆర్థికంగా కుదేలవుతున్నారు. నాసిరకం మందులు కారణమా.. వాతావరణంలో మార్పుల ప్రభావమా అనేది అంతుచిక్కడం లేదు. పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు నలిగిపోతున్నారు. కర్బూజ, కళింగర, టమోటా, బీర, మిరప, మామిడి, వేరుశనగ పంటలు ఎక్కువగా సాగు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 800 ఎకరాలకు పైబడి ఈ పంటలన్నీ సాగు చేశారు. ఈసారి ఎక్కువగా టమోటా, వేరుశనగ పంటలను సాగు చేశారు. మచ్చతెగుళ్లతో టమోటా పూతంతా రాలిపోయింది. పూతను దక్కించుకోవడానికి ఎన్ని మందులు పిచికారి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. బీరకాయ పంటకు కూడా మచ్చతెగులు సోకి ఆకులన్నీ ఎరుపు రంగులోకి మారిపోయాయి. వేరుశనగ పంట ఊడలు దిగే సమయానికి బూడిద తెగుళ్లు, నల్లజీడ, పచ్చపురుగు వచ్చి దిగుబడులపై పూర్తిగా ప్రభావం చూపుతోంది. మామిడికి పూత రాలిపోవడం, అగ్గితెగుళ్లు సోకి పంట ఎదుగుదల లేకపోవడంతో పంటను కాపాడుకోలేక పోతున్నారు. దీంతో పాటు మంచు కూడా విపరీతంగా కురవడంతో పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఒక్కోసారి మందును పిచికారి చేయాలంటే ఎకరాకు సుమారు రూ. 10 వేల దాకా ఖర్చు రావడంతో రైతులు భయపడుతున్నారు. తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించాల్సిన ఉద్యాన, వ్యవసాయ శాఖాధికారులు పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు.


తేనెబంకతో రాలిపోయిన మామిడి పూత, పిందె

అదుపులోకి రాని తెగుళ్లు



నాకున్న 8 ఎకరాల్లో మామిడి పంటను సాగు చేశాను. వేలాది రూపాయలు ఖర్చు చేసి మందులు పిచికారి చేసినా తెగుళ్లు అదుపులోకి రావడం లేదు. పూత రాలిపోవడం, పిందె దశలో ఊడిపోవడం, బూడిద తెగుళ్లు ఇలాంటి తెగుళ్లు సోకి తీవ్రంగా నష్టపోతున్నాం.

-ఆవునీరు, కరిగానిపల్లి, కుందుర్పి మండలం

పంటలను కాపాడుకోలేకపోతున్నా



నాకున్న 8 ఎకరాల్లో విడతల వారిగా వేరుశనగ, టమోటా పంటలను సాగు చేశాను. తెగుళ్లు భారీగా సోకడంతో పంటలను కాపాడుకోలేకపోతున్నారు. ఉదయం పూట పంటలపై తీవ్రమైన మంచు కురుస్తోంది. దీంతో పంటలకు ఎదుగుదల లేదు. ఆర్థికంగా నష్టపోతున్నాం. బూడిద తెగుళ్లు, మచ్చ తెగుళ్లతో నలిగిపోతున్నాం.

- గౌసిద్ధ, కరిగానిపల్లి, కుందుర్పి మండలం

పంటను తొలగించేశా



నాకున్న రెండు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశాను. దీనికి సుమారు రూ. 60 వేలకు పైబడి ఖర్చు చేశాను. పంట ఏ మాత్రం ఎదుగుదల లేదు. పంటను కాపాడుకోవడానికి ఎన్ని మందులు పిచికారి చేసినా ప్రయోజనం కనిపించలేదు. తెగుళ్ల ఉధృతికి రెండు ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ పంటను తొలగించేశాను.

- మహేష్, కరిగానిపల్లి, కుందుర్పి మండలం

నల్లమచ్చ తెగులుతో నష్టపోయా..



నాకున్న 8 ఎకరాల్లో విడతల వారిగా టమోటా, వేరుశనగ పంటలను సాగు చేశాను. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టాను. టమోటాకు మచ్చ, బూడిద తెగుళ్లు ఎక్కువగా సోకుతున్నాయి. అగ్గితెగుళ్లు, నల్లజీడ, పచ్చపురుగు ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నాను.

- శ్రీనివాసులు, కరిగానిపల్లి, కుందుర్పి మండలం

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

- జాతీయ రైతు దినోత్సవంలో ఎంపీ అంబికా

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, అన్నదాతలే ఆ గ్రామాలకు ఊపిరి అని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఏఎఫ్ ఎకాలజీ సెంటర్, రైతుసంఘాలు, సహాయ రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా ఓ ప్రైవేట్‌హాల్‌లో జాతీయ రైతు దినోత్సవ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ సృష్టిలో భూమిపై సమస్త జీవరాశులు ఆరోగ్యంగా జీవించడానికి అన్నదాతల శ్రమే ప్రధాన కారణమన్నారు. అలాంటి రైతులు బాగుంటేనే గ్రామం, ప్రాంతం, రాష్ట్రం, దేశం బాగుంటుందని తెలిపారు. కిసాన్ రైలు కోసం ప్రయత్నిస్తున్నామని, ఇటీవల తాడిపత్రి నుంచి అరటి పంటను రైలు ద్వారా విదేశాలకు తరలించామన్నారు. ఇదంతా అధికారులు, నాయకుల సహకారంతో సాధ్యమైందని తెలిపారు. ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా ఇళ్లకే పరిమితమైన సమయంలోనూ రైతులు మాత్రమే వ్యవసాయం చేసి ప్రజలకు ఆహారాన్ని అందించారని గుర్తుచేశారు. రైతుసంఘం నాయకులు నరేంద్రస్వరూప్ మాట్లాడుతూ రైతు సహకార వేదిక రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోందని తెలిపారు. విద్యుత్తు ప్రమాదంలో మరణించిన రైతుకుటుంబాల సహాయ నిధికి హార్టికల్చర్ రైతుసంఘం నాయకులు భాస్కర్ రూ.25వేలు అందజేశారు. అనంతరం ఆదర్శరైతులు 60మందిని రైతురత్న బిరుదుతో సన్మానించారు. అక్కడే రైతు ఉత్పత్తుల స్టాల్స్‌ను ఎంపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు భానుజా, రైతు సంఘాల నాయకులు, ప్రముఖులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, యువరైతులు, తదితరులు పాల్గొన్నారు.


రైతును సన్మానిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

విజేతలు ఏఎస్ఏ, నార్పల

- ముగిసిన రూరల్ క్రికెట్ లీగ్ పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): రూరల్ క్రికెట్ లీగ్ పోటీల్లో బాలుర విభాగంలో నార్పల, బాలికల విభాగంలో అనంత స్పోర్ట్స్ అకాడమీ(ఏఎస్ఏ) జట్లు విజేతలుగా నిలిచాయి. జిల్లా క్రికెట్ సంఘం, ఆర్డీటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అనంత క్రీడాగ్రామంలో బాలుర-15, బాలికల అండర్-16 రూరల్ క్రికెట్ లీగ్ ఫైనల్స్ నిర్వహించారు. బాలుర పోటీల్లో ధర్మవరం, నార్పల జట్లు తలపడ్డాయి. నార్పల 34.3ఓవర్లలో 135పరుగులకు ఆలౌట్ అయ్యింది. బ్యాటర్ సంజయ్ 58పరుగులు చేశాడు. అనంతరం బరిలోకి దిగిన ధర్మవరం 29.2ఓవర్లలో 69పరుగులకే ఆలౌట్ అయ్యింది. నార్పల బౌలర్లు వర్మేశ్వర్ 3, మహేంద్ర 3, కౌశిక్ 2 వికెట్లు పడగొట్టారు.

- బాలికల పోటీల్లో ధర్మవరం, అనంత స్పోర్ట్స్ అకాడమీ జట్లు తలపడ్డాయి. ఏఎస్ఏ 30ఓవర్లలో 4వికెట్లు నష్టానికి 196పరుగులు చేసింది. బ్యాటర్లు ధారా మోహన్ 81, చైత్ర 40, రోషనారా 29 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన ధర్మవరం 30ఓవర్లలో ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 147పరుగులు మాత్రమే సాధించింది. బాలికల్లో బెస్ట్ బ్యాటర్ తేజశ్రీ శర్మ-543 (నార్పల), బెస్ట్ బౌలర్ జాహ్నవి-21 వికెట్లు (గుంతకల్లు), మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్ హస్మిత 393పరుగులు, 12వికెట్లు (ధర్మవరం), ఎమర్జింగ్ ప్లేయర్ చైత్ర-476పరుగులు (ఏఎస్ఏ)లు నిలిచారు. బాలురలో బెస్ట్ బ్యాటర్ కౌశిక్-707 పరుగులు(తపోవనం క్రికెట్ అకాడమీ), బెస్ట్‌బౌలర్ సంజయ్ 23వికెట్లు (నార్పల), మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్ తన్మయి కార్తికెరెడ్డి 623పరుగులు, 8వికెట్లు, ఎమర్జింగ్ ప్లేయర్ రాజా నిలిచారు. డీఆర్ఓ మలోలా ముఖ్య అతిథులుగా హాజరై విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు పీఎల్ ప్రకాష్‌రెడ్డి, ఇన్‌చార్జి సెక్రటరీ భీమలింగారెడ్డి, ఆర్డీటీ గ్రాస్‌రూట్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ, సీనియర్ అంపైర్ అన్సర్‌ఖాన్, కోచ్‌లు నరేష్, మహేశ్వర్, కుమార్, బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన అనంత స్పోర్ట్స్ అకాడమీ బాలికల జట్టు



రూరల్‌లీగ్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన నార్పల జట్టు



శాంతి కపోతాలను ఎగురవేస్తున్న ఎస్పీ, అధికారులు

క్రీడలతో మానసికోల్లాసం

- జిల్లా ఎస్పీ జగదీష్‌బాబు
- పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం


మాట్లాడుతున్న ఎస్పీ

అనంతపురం క్రైం, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): నిత్యం ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలతో దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2024 స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం ఎస్పీ ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లాలోని ఏఆర్, స్పెషల్ పార్టీ విభాగాలతో పాటు ఏడు సబ్ డివిజన్లకు సంబంధించిన పోలీస్ క్రీడా బృందాలు పాల్గొన్నాయి. స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభ సంకేతంగా కాగడా(జ్యోతి) వెలిగించారు. తెల్ల కపోతాలు, బెలూన్లను ఎగురవేశారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న బృందాలను ఎస్పీ పరిచయం చేసుకుని వారి నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రీడా పోటీల్లో హోదాలు మరిచి అందరూ ఒక టీంగా కష్టించాల్సి ఉంటుందన్నారు. చిన్న పెద్ద అనే భేదాలు లేకుండా సిబ్బంది మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. క్రీడల్లో బాగా రాణించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం 800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్‌బాషా, డీఎస్పీలు వెంకటేష్, రవిబాబు, రామకృష్ణుడు, ఎస్బీ సీఐలు ధరణికిషోర్, క్రాంతికుమార్, ఆర్ఐలు రెడ్డప్పరెడ్డి, రాముడు, సీఐలు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎదురీదుతున్న ఆంధ్రా

- పటిష్టస్థితిలో మహారాష్ట్ర


సెంచరీ కొట్టిన సుస్రుత్ సావంత్

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): కూచ్ బెహర్ అండర్-19 ట్రోఫీలో భాగంగా ఆంధ్రా-మహారాష్ట్ర జట్ల మధ్య జరుగుతున్న క్వార్టర్ ఫైనల్ పోటీలో ఆంధ్రా జట్టు ఎదురీదుతోంది. స్థానిక ఆర్డీటీ స్టేడియంలో సోమవారం రెండో రోజు ఆట కొనసాగింది. ఓవర్‌నైట్ స్కోర్ 284/5తో రెండో రోజు మహారాష్ట్ర ఆట ఆరంభించింది. మరో 134పరుగులు జోడించి ఆలౌట్ అయ్యింది. దీంతో మహారాష్ట్ర స్కోరు 420పరుగులకు చేరింది. బ్యాటర్లు కిరణ్, సుస్రుత్ సావంత్ సెంచరీలతో రాణించారు. ఆంధ్రా బౌలర్లలో యువన్, ఆదిత్యరెడ్డి చెరో 3వికెట్లు, రాజేష్ 2వికెట్లు పడగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఆంధ్రా మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 69 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. బ్యాటర్లు వరుణ్ సాత్విక్ 33పరుగులతో నాటౌట్‌గా నిలవగా, లోహిత్ లక్ష్మీనారాయణ 28పరుగులు చేశారు. కార్యక్రమంలో బీసీసీఐ సెలెక్టర్ హర్విందర్‌సింగ్ సోధీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఏజీఎం శివకుమార్, మహారాష్ట్ర సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ మిలింద్‌గుంజాల్, జిల్లా క్రికెట్ సంఘం ఇన్‌చార్జి కార్యదర్శి భీమలింగారెడ్డి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మీడియా మేనేజర్ రాజగోపాల్, ఏడీసీఏ కోశాధికారి షబ్బీర్, ఏసీఏ, ఏడీసీఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తైక్వాండో పోటీలు

తాడిపత్రి, డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని వైష్ణవి పాఠశాలలో ఓపెన్ జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు ముగిశాయని జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సాయిబాబా సోమవారం తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు శివయ్య, వైష్ణవి పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తైక్వాండో పిల్లల ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా అధ్యక్షుడు శివయ్య చేతులమీదుగా పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ పోటీల్లో మొదటి బహుమతి అనంతపురం జట్టు గెలుచుకోగా, రెండవ బహుమతి తాడిపత్రి టీం, అనంతపురం రూరల్ టీం మూడో బహుమతి కైవసం చేసుకున్నాయని ఆయన తెలిపారు.


పోటీలను ప్రారంభిస్తున్న సీఐ

ఫ్లై ఓవర్‌కు మోక్షం ఎప్పుడో..!

- ఐదేళ్లుగా ఆగిపోయిన పనులు
- ప్లాన్ మార్చాలని గ్రామస్థుల డిమాండ్

డి.హీరేహాళ్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ఐదేళ్లుగా ఒక అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కి.. అన్న చందంగా సాగుతున్నాయి. బళ్లారి-బెంగుళూరు జాతీయ రహదారి 150ఏకు సంబంధించి ఐదేళ్ల క్రితమే పనులను ప్రారంభించారు. ఈ జాతీయ రహదారికి డి.హీరేహాళ్ మండల కేంద్రం మీదుగా ఆంధ్ర ప్రాంతంలో సుమారు 11 కి.మీ. పనులు చేపట్టారు. మండల కేంద్రంలో ఇరువైపులా వాహనాల రాకపోకల కోసం 1.7 కి.మీ. మేర ఫ్లైఓవర్ నిర్మాణానికి ఐదేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకు అది పూర్తి కాలేదు. ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టినప్పటి నుంచి పనులు అర్థంతరంగా ఆగిపోతున్నాయి. ఫ్లైఓవర్ నిర్మాణం మినహా రెండు సంవత్సరాలు క్రితమే జాతీయ రహదారి పనులు పూర్తి చేశారు. మొదటిసారి ఫ్లైఓవర్ నిర్మాణం పనులు చేపట్టినపుడు భూసేకరణలో సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఇరువైపులా ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు ఉన్నాయి. భూసేకరణలో చాలా మందికి పరిహారం అందలేదు. దీంతో ఫ్లైఓవర్ నిర్మాణం పనులు కొన్ని నెలలు ఆపివేశారు. తిరిగి కొంతమందికి పరిహారం చెల్లించి పనులు మొదలు పెట్టే సమయంలో మళ్లీ భూసేకరణ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అప్పుడు కూడా కొన్ని నెలల పాటు పనులు నిలిపేశారు. ఆలస్యం కావడంతో నిర్మాణ సంస్థ ఈ పనుల నుంచి విరమించుకుంది. ఆరునెలల తర్వాత పనులను మరో నిర్మాణ సంస్థ చేపట్టింది. ఇళ్లు, దుకాణాలను చదును చేసి పనులను ప్రారంభించింది. మండల కేంద్రం మీదుగా కర్ణాటకకు రోజూ వందలాది పెద్ద వాహనాలు వెళుతుంటాయి. ఫ్లైఓవర్‌కు ఇరువైపులా వాహనాలు వెళ్లడానికి చిన్న అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడంతో ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్థులు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇక్కడ పెద్ద అండర్ పాస్ నిర్మించాలని విన్నవించినా పరిష్కరించకపోవడంతో గ్రామస్థులు మూకుమ్మడిగా పనులను అడ్డుకున్నారు. దీనిపై గ్రామస్థులు హైకోర్టును ఆశ్రయించడంతో ప్రస్తుతానికి నిర్మాణ పనులు నిలిపివేశారు. దుమ్ము, ధూళి అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ఎపుడు పరిష్కారమవుతుందో, ఫ్లైఓవర్ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.


డి.హీరేహాళ్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించ తలపెట్టిన ప్రదేశం

ప్లాన్ మార్చి నిర్మించాలి



ప్రతి రోజూ మండల కేంద్రం నుంచి వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఇక్కడి నుంచి ఎంతో ప్రసిద్ధిగాంచిన గవిసిద్ధేశ్వర ఆలయం, కర్ణాటకలోని బసాపురం, మెట్రికి, నాగలాపురం తదితర గ్రామాలకు బస్సులు, లారీలు, పెద్ద పెద్ద వాహనాలు ప్రతిరోజూ వెళుతుంటాయి. వాహనాల రాకపోకల కోసం ఇక్కడ ఒక చిన్న అండర్ పాస్ నిర్మించ తలపెట్టారు. దీనివల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అండర్ పాస్ పెద్దదిగా నిర్మించాలి.

-తిప్పేస్వామి, మాజీ సర్పంచ్, డి.హీరేహాళ్

పరిహారం అందలేదు..



జాతీయ రహదారి పనులు మొదలుపెట్టి ఏళ్లు గడుస్తున్నా చాలా మందికి భూసేకరణకు సంబంధించి పరిహారం అందలేదు. ముఖ్యంగా ఇక్కడ అధిక స్థలం కోల్పోయిన శివలింగతాత మఠం, రాఘవేంద్రస్వామి దేవాలయానికి సంబంధించి ఒక్క రూపాయి కూడా పరిహారం అందించలేదు. ఈ విషయమై పలుమార్లు అధికారులను అడిగినా పట్టించుకోలేదు. హోటళ్లు, దుకాణాలు కోల్పోయిన చాలామందికి పరిహారం అందలేదు.

- వన్నూరుస్వామి, డి.హీరేహాళ్

ఉన్నతాధికారులకు నివేదించాం..



ఇక్కడ నిర్మించబోయే ఫ్లైఓవర్‌కు సంబంధించి చాలా ఏళ్లుగా నిర్మాణ పనులు అర్థంతరంగా ఆగిపోవడం వాస్తవమే. ముఖ్యంగా ఫ్లైఓవర్ నిర్మాణ లోపంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, రూపకల్పన మార్పు చేసి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. వారి డిమాండ్ మేరకు నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పూర్తి చేస్తాం.

- అనిల్‌కుమార్, తహసీల్దార్

న్యూస్‌బాక్స్

టమోటా కిలో రూ. 17

అనంతపురం రూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ. 17తో అమ్ముడు పోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు సోమవారం 900 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ. 12, కనిష్ఠ ధర రూ. 7 పలికినట్లు ఆయన తెలిపారు.

చీనీ టన్ను రూ.33వేలు

అనంతపురం రూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ. 33,190 పలికినట్లు మార్కెట్ ఎంపికశ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ. 12 వేలు, సరాసరి రూ. 25 వేలుతో అమ్ముడుపోయినట్లు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 20 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

హెచ్‌ఐవీ బాధితులకు ఉచిత కుట్టు శిక్షణ

అనంతపురం టౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీ బాధిత మహిళల స్వయం ఉపాధి కోసం చేతివృత్తులపై శిక్షణ కల్పించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా జిల్లా వైద్యశాఖ పరిధిలో గుర్తించిన బాధితులకు పంగల్ రోడ్డు సమీపంలో గల ఆర్డీటీ ఎకాలజీ సెంటర్‌లో కుట్టు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. విజయవాడకు చెందిన ఏఎన్‌పీ, సిద్ధి, ఉషా, వీఎంహెచ్ సంస్థలు హెచ్‌ఐవీ బాధితులకు కుట్టు శిక్షణకు సహకారం అందిస్తున్నారు. తొమ్మిది రోజులుపాటు ఈకుట్టు శిక్షణ ఇవ్వనున్నారు. ఈశిక్షణకు జిల్లాలోని 25మంది హెచ్‌ఐవీ బాధితులు హాజరయ్యారు. వారికి ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టరు గంగాధరరెడ్డి చేతులు మీదుగా కుట్టు మెషీన్లకు సంబంధించిన సామగ్రిని సోమవారం అందజేశారు. ఈసందర్భంగా గంగాధరరెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపరాదన్నారు. వారి స్వయం ఉపాధి కోసమే కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉషాకంపెనీ ప్రతినిధి రాజ్‌కుమార్, వాయువ్య మహిళామండలి ప్రతినిధి శివయ్య, అనంతనెట్‌వర్క్ ఆఫ్‌పాజిటివ్ సంస్థ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

షార్ట్ సర్క్యూట్‌తో వక్కతోట దగ్ధం

అమరాపురం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పార్లపల్లికి చెందిన మహిళారైతు జుంజమ్మ వక్కతోట విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సోమవారం దగ్ధమైంది. మహిళారైతు తనకున్న రెండెకరాల పొలంలో మూడేళ్ల క్రితం వక్కచెట్లను సాగు చేసింది. రూ.5లక్షల వరకు ఖర్చు చేసింది. అప్పులు చేసి 1400 వక్కచెట్లను పెంచింది. పొలంలో విద్యుత్ లైన్‌లో షార్ట్ సర్క్యూట్ అయి, మంటలు చెలరేగాయి. వక్క చెట్లకు వ్యాపించడంతో కాలిపోయాయి. వెయ్యి వక్కచెట్లు కాలిపోయినట్లు బాధితురాలు వాపోయింది. రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసింది.

వల చుట్టుకుని మత్స్యకారుడి మృతి

ఓబుళదేవరచెరువు, డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): చేపల కోసం వల చుట్టుకుని మండలకేంద్రానికి చెందిన మత్స్యకారుడు నిరగొట్టు నగేష్(52) సోమవారం మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. నగేష్ సోమవారం ఉదయం చేపలకోసం చెరువులో వల వేసి వచ్చాడు. సాయంత్రం వలలో చిక్కిన చేపలు పట్టుకోవడానికి చెరువులోకి వెళ్లాడు. పొరబాటున వల కాళ్లకు చుట్టుకోవడంతో నీటిలో మునిగి, మరణించాడు. ఎంతసేపటికీ అతడు రాకపోవడంతో కుమారుడు నవీన్ చెరువు వద్దకు వెళ్లి చూశాడు. తండ్రి ధరించిన చొక్కా నీటిపై తేలుతూ కనిపించింది. అక్కడికెళ్లి చూడగా తండ్రి మృతదేహం బయటపడింది. దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలాన్ని ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి పరిశీలించారు. కేసు నమోదుచేసుకుని, శవాన్ని కదిరి ఆస్పత్రికి తరలించారు.

పేకాట ఆడుతూ పట్టుబడిన ఉపాధ్యాయులు

కదిరి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇద్దరు టీచర్లు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. స్థానిక నిజాంవలి కాలనీలో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.1.12 లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వారిలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నట్లు చెప్పారు. పట్టుబడిన వారిని మంగళవారం తహసీల్దార్ ముందు హాజరుపరుస్తామని సీఐ తెలిపారు.


సీతారాం ఏచూరికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

బీజేపీది విభజన వాదం

సమైక్యతతో తిప్పికొట్టాలి
విధాన పరంగా మోదీ, బాబు, జగన్ ఒక్కటే
సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై. వెంకటేశ్వరరావు
అట్టహాసంగా సీపీఎం జిల్లా మహాసభలు ప్రారంభం

అనంతపురం కల్చరల్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): హిందుత్వం పేరుతో బీజేపీ దేశ ప్రజల మధ్య చీలిక తెచ్చే ప్రయత్నం చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై వెంకటేశ్వరరావు విమర్శించారు. తాము దేశ ప్రజల మధ్య ఐక్యతను కోరుకుంటుంటే బీజేపీ మతం పేరుతో విభజన కోరుకుంటోందన్నారు. బీజేపీ విభజన వాదాన్ని సమైక్యతతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీపీఎం 14వ జిల్లా మహాసభలను పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు భారీ ప్రజా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మహిళల కోలాటాలు, డప్పు కళాకారుల విన్యాసాలు, దరువు, ఉరుముల కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రముఖ కమ్యూనిస్టు నేతల చిత్రపటాలతో కూడిన 40 మీటర్ల ఎర్ర పతాకాన్ని రెడ్‌షర్ట్ వలంటీర్లు పట్టుకుని నడిచారు. అనంతరం లలితకళా పరిషత్‌లో సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం దివంగత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం నిర్వహించిన బహిరంగ సభలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా సంపదని కార్పొరేట్లకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు మోదీ ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నిస్తోందని విమర్శించారు. విద్యుత్ ఒప్పందాల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపణలొస్తున్నా రాష్ట్రంలోని అధికార టీడీపీ ఎందుకు నోరు మెదపడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే విషయంలో మోదీ అయినా.. చంద్రబాబు అయినా.. జగన్మోహన్‌రెడ్డి అయినా ఒక్కటేనన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. సీపీఎం సీనియర్ నాయకుడు ఓబులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు సాగు, తాగునీటిని అందించే హంద్రీనీవా, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువల ఆధునికీకరణను ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ మాట్లాడుతూ సీపీఎం ఈ మూడు సంవత్సరాల కాలంలో చేపట్టిన కార్యక్రమాలను పునఃసమీక్షించుకుని, రానున్న మూడేళ్ల కార్యాచరణను ఈ 14వ మహాసభల్లో తీర్మానిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సావిత్రి, బాలరంగయ్య, నల్లప్ప, నాగేంద్రకుమార్, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, వెంకటనారాయణ, కృష్ణమూర్తి, సూర్యచంద్ర యాదవ్, మన్నీల రామాంజనేయులు, ఆర్‌వీ నాయుడు పాల్గొన్నారు.

ప్రతినిధుల సభ ప్రారంభం...

సీపీఎం జిల్లా 14వ మహాసభలను పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి జిల్లా కేంద్రంలోని గుత్తిరోడ్డు ఎస్‌ఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా కామ్రేడ్ ముష్కిన్ ప్రాంగణంలో మహాసభల ఆరంభసూచికగా ఎర్ర జెండాను సీపీఎం జిల్లా సీనియర్ నాయకుడు నాగరాజు ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఇటీవలి కాలంలో చనిపోయిన వామపక్ష నాయకులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం మహాసభలనుద్దేశించి వై వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడారు. తదనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ నివేదికను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లప్ప, బాలరంగయ్య, సావిత్రి, శ్రీనివాసులు, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

మీరైనా పట్టించుకోండి

హాస్టళ్లలో క్లిష్టంగా మెనూ అమలు

పెరిగిన ధరలతో వార్డెన్ల ఇబ్బందులు
కూటమి ప్రభుత్వంపైనే ఆశలు
సమస్యలు పరిష్కరించాలని వినతి

అనంతపురం ప్రెస్‌క్లబ్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ చర్యలతో సంక్షేమ వసతి గృహాల్లో మెనూ అమలు క్లిష్టంగా మారింది. అప్పటి ప్రభుత్వం మెనూను భారీగా పెంచింది. కానీ అందుకు అనుగుణంగా చార్జీలు పెంచలేదు. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు పరిశీలించకుండా ఒక్కో విద్యార్థిపై రూ.150 నుంచి రూ.200 పెంచి డైట్ చార్జీలు పెంచినట్లు గొప్పగా ప్రకటించుకుంది. ఈ ధరలతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు చేయలేక వార్డెన్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వమైనా చొరవ చూపి మెనూ సమస్యలు పరిష్కరించాలని పలువురు వార్డెన్లు కోరుతున్నారు.


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం (ఫైల్)

గత టీడీపీ పాలనలో...

2012వ సంవత్సరంలో ప్రీమెట్రిక్ హాస్టల్‌కు రూ.750, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌కు రూ.1050గా డైట్ చార్జీలు నిర్ణయించారు. అయితే గత టీడీపీ ప్రభుత్వం ఆ ధరలను భారీగా పెంచింది. జిల్లాస్థాయిలో కలెక్టర్ సమక్షంలో ఓ కమిటీని ఏర్పాటు చేసి మార్కెట్ ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు నిర్ణయించేలా ఆదేశాలు జారీ చేసింది. ప్రీమెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు రూ.750లు ఉన్న డైట్ బిల్లులను రూ. 1250లకు పెంచింది. పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ డైట్ చార్జీలను 1050 నుంచి రూ. 1400కు పెంచింది. దీంతో వార్డెన్లు మెనూను సక్రమంగా అమలు చేసేవారు.

వైసీపీ ప్రభుత్వ తీరుతో ఇబ్బందులు

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దాదాపు మూడున్నరేళ్ల వరకూ డైట్ చార్జీల పెంపు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తర్వాత 3,4 తరగతుల విద్యార్థులకు రూ. 1150, ఐదు నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ. 1400, ఇంటర్మీడియట్ ఆపై తరగతుల విద్యార్థులకు రూ.1600లు చెల్లించేందుకు నిర్ణయించింది. అయితే గత ఐదేళ్లుగా కందిబేడలు, పామాయిల్, చికెన్ తరహా వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. అప్పటి ప్రభుత్వం పెంచిన అరకొర చార్జీలతో నిర్దేశించిన మెనూను అమలు చేసేందుకు వార్డెన్లు నానా తిప్పలు పడ్డారు.

కాస్మెటిక్స్‌కు కటకటే...

కాస్మెటిక్స్ చార్జీల పెంపును సైతం గత ప్రభుత్వం అరకొరగానే అమలు చేసింది. గతంలో 3 నుంచి 6వ తరగతులకు రూ. 50-60 ఉన్న కాస్మెటిక్స్ చార్జీలను తెలుగుదేశం ప్రభుత్వం 2014లో రూ. 100-110లకు పెంచింది. వాటిని వైసీపీ ప్రభుత్వం రూ. 125-130కి పెంచింది. 7 నుంచి 10 తరగతుల విద్యార్థులకు రూ. 70-80లు ఉన్న కాస్మెటిక్స్ చార్జీలను 2014లో టీడీపీ ప్రభుత్వం రూ. 125-160 వరకూ పెంచింది. వైసీపీ ప్రభుత్వం రూ.150-200లకు పెంచింది. హెయిర్ కటింగ్ రూ. 30లు ఉండగా... రూ. 50లకు పెంచింది. ఈ అరకొర పెంపుతో అవసరాలు తీరక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



మంత్రి సవిత చొరవ తీసుకోవాలి

వైసీపీ ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాల్లో డైట్ చార్జీలు పెంచకుండా పేద విద్యార్థుల పొట్ట కొట్టింది. రాష్ట్రాన్ని విద్యాహబ్ చేస్తామని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారు. పాదయాత్ర సమయంలో సంక్షేమ హాస్టళ్లను ఉన్నతస్థాయిలో ఉంచుతామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇప్పటికే విద్యాపరమైన అంశాల్లో అనేక మార్పులు తెస్తున్నారు. మంత్రి సవిత చొరవ తీసుకొని డైట్ చార్జీల పెంపు విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడాలి. డైట్ చార్జీలు పెరిగితే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుంది.

- బీసీ సురేష్‌యాదవ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య



రూ. మూడు వేలకు పెంచాలి

సంక్షేమ వసతిగృహాల్లో ఉన్న విద్యార్థులకు ఒక్కొక్కరికి డైట్ చార్జీలు రూ. 3వేలకు పెంచాలి. గత ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది. జిల్లాలో శిథిలావస్థకు చేరిన హాస్టళ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పునర్నిర్మాణం చేయాలి. ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేయాలి. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి హాస్టల్‌లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి.

- ఓతూరు పరమేష్, జిల్లా ప్రధానకార్యదర్శి, ఎస్‌ఎఫ్‌ఐ

చంద్రబాబుతోనే గ్రామాలకు స్వర్ణయుగం

పంచాయతీరాజ్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్
ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌కు సన్మానం


ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానిస్తున్న బాబు రాజేంద్రప్రసాద్ ఇతర నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రామాలకు స్వర్ణయుగం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని పంచాయతీరాజ్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ ఆవరణంలోని సమావేశపు హాల్‌లో సోమవారం అనంత ఉమ్మడి జిల్లా ఏపీ పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా పంచాయతీరాజ్ చాంబర్ సభ్యుడిగా పనిచేసి ఎమ్మెల్యేగా ఎదిగిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌ను పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచుల సంఘం ఆధ్వర్యం లో సన్మానించారు. పంచాయతీరాజ్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్ ఆజాద్, ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గొనుగుంట్ల భూషణ్ తదితరులు ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. సర్పంచుల నిధులను దుర్వినియోగం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. తాజాగా గత ప్రభుత్వంలో పెండింగ్‌లోని రూ.వెయ్యి కోట్లతోపాటు మరో రూ.2500 కోట్లు మంజూరు చేశారన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4500 కోట్ల నిధులు మంజూరు చేయడం శుభపరిణామమన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి ఉన్న నాలుగేళ్ల కాలపరిమితిని రెండేళ్లకు కుదించాలని మంత్రి వర్గంలో ప్రతిపాదన పెట్టగా సీఎం చంద్రబాబు నిరాకరించారన్నారు. ఈ ఘటనే సీఎం చంద్రబాబు విలువలతో కూడిన రాజకీయం చేస్తారనేందుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ చాంబర్‌లో పనిచేయడం ద్వారానే తాను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానన్నారు. అప్పట్లో తనకు సహకరించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, రాజేంద్రప్రసాద్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచుల సమస్యలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేశ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ చాంబర్ నాయకులు మునిరెడ్డి, ధనుంజయయాదవ్, ముత్యాలరావు, వెంగమనాయుడు, ప్రతాప్‌నాయుడు, వేలూరు రంగయ్య, వీరేష్, సుబ్బరామయ్య, ఆలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

ఓ కారు, మూడు కిలోల గంజాయి స్వాధీనం


అరెస్ట్ వివరాలను వెల్లడిస్తున్న సీఐ మనోహర్

గుంతకల్లుటౌన్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం నలుగురు గంజాయి విక్రేతలను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి ఓ కారు, మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మనోహర్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన రాము, రామకృష్ణ, వెంకటసాయి, గుంతకల్లుకు చెందిన షికారి దుర్గేష్‌లు ఒడిశా రాష్ట్రంలో గంజాయిని కొనుగోలు చేసేవారు. బళ్లారికి చెందిన వెంకటసాయి ద్వారా ఒడిశాలో కొనగోలు చేసిన గంజాయిని రైల్లో గుంతకల్లుకు తెస్తారు. దాన్ని చిన్న, చిన్న ప్యాకెట్‌ల ద్వారా ఈ నలుగురు కలిసి విక్రయించేవారన్నారు. ఉదయం రైల్వేస్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా షిఫ్ట్ కేఏ30ఎన్ కారును అనుమానంతో తనిఖీ చేశామన్నారు. అందులో ఓ బ్యాగ్‌లో రెండు కిలోలు, మరో బ్యాగ్‌లో ఒక కిలో గంజాయిని గుర్తించి, స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒడిశాలో కిలో రూ. 5వేలకు కొని, ఇక్కడ 5గ్రాములు రూ. 200ప్రకారం విక్రయిస్తారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ జయప్రకాష్ రెడ్డి, వన్‌టౌన్ ఏఎస్ఐ వెంకటనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..!

ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.11.56 కోట్లు విడుదల


మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిని సత్కరిస్తున్న బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

అనంతపురం, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గు రైన ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభు త్వం ఉమ్మడి జిల్లాకు రూ. 11.56 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం సచివాలయంలో మంత్రి డోలాను కలిసి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ బడుగు, బలహీన వర్గాలను జగన్ ఓటు బ్యాంకుగా చూశారేగానీ అభివృద్ధికి ఏనాడూ పాటుపడలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలు చదువుకోవడం జగన్‌కు ఇష్టం లేదన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోలేద న్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన డైట్, కాస్మెటిక్ బిల్లులను చెల్లించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల విద్య, అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులతోపాటు విద్యార్థుల డైట్ బిల్లులను తమ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

● ఇద్దరి అరెస్టు ● 20 తులాల బంగారం స్వాధీనం


నిందితుల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రత్న

హిందూపురం, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): పగటిపూట తాళం వేసిన ఇళ్లను రెక్కీ నిర్వహించి, రాత్రయితే చోరీలకు పాల్పడుతున్న దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 20 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ రత్న తెలిపారు. స్థానిక టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుల అరెస్టు వివరాలను ఎస్పీ వెల్లడించారు. పట్టణంలోని రహమత్‌పురానికి చెందిన అల్లాబకష్, సయ్యద్ నూరుల్లా, విద్యానగర్‌కు చెందిన భువనేశ్వరి వ్యసనాలకు బానిసయ్యారు. వీరు త్యాగరాజ్‌నగర్‌కు చెందిన ఎరుకల కావడి నాగేంద్ర, సాకే ప్రవీణ్‌కుమార్, గుడ్డు ప్రాంతంలో నివాసమున్న చాకలి శ్రీనివాస్‌తో కలిసి కొంతకాలం క్రితం పట్టణంలో పలుచోట్ల రాత్రిపూట చోరీలు చేశారు. దీనిపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో అప్‌గ్రేడ్ సీఐ ఆంజనేయులు, టూటౌన్ సీఐ అబ్దుల్ కరీం, వన్‌టౌన్ సీఐ రాజగోపాల్‌నాయుడు, సిబ్బంది.. దొంగలపై నిఘా వేశారు. ఈ తరుణంలో సోమవారం హిందూపురం మండలంలోని ఆటోనగర్ క్రాస్‌వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రహమత్‌పురానికి చెందిన నిందితులు అల్లాబకష్, సయ్యద్ నూరుల్లా పట్టుబడ్డారు. వారిని విచారించి, వారి నుంచి 197 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.15 లక్షలకుపైగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఎరుకల కావడి నాగేంద్ర, సాకే ప్రవీణ్‌కుమార్, చాకలి శ్రీనివాస్ సామూహిక అత్యాచారం కేసులో జైలులో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం చోరీ కేసుల్లో భువనేశ్వరిని అరెస్టు చేయాల్సి ఉందని ఎస్పీ తెలిపారు. వీరంతా బృందంగా ఏర్పడి, తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి బీరువాల్లోని బంగారు నగలు కొట్టేయడమే పనిగా పెట్టుకున్నారు. వచ్చిన డబ్బుతో జల్సా చేసేవారు.

మద్యం మత్తులో స్నేహితుడి హత్య

తాడిపత్రి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావివెంకటాంపల్లి గ్రామసమీపంలో వంశీ (26) అనే యువకుడిని అతడి మిత్రులే రాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారని రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన మేరకు రావివెంకటాంపల్లికి చెందిన వంశీ ఐషర్ డ్రైవర్‌గా పని చేసేవాడు. సోమవారం మధ్యాహ్నం మిత్రులతో కలిసి మద్యం సేవించడానికి గ్రామ సమీపంలోని ముళ్లపొదల్లోకి వెళ్లారు. కొంత సమయం తర్వాత వీరి మధ్య మద్యం విషయంలో గొడవపడ్డారు. దీంతో కోపోద్రిక్తులైన మిత్రులు వంశీని రాళ్లతో కొట్టి చంపారని తెలిపారు. అనంతరం వీరు పరారయ్యారని సీఐ తెలిపారు. గతంలో వంశీ ఇదే గ్రామానికి చెందిన పలువురు యువకులతో ఐషర్ బాడుగ విషయంలో గొడవపడ్డాడని తెలిపారు. ఈ కోణంలో కూడా విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య అంజలి ఉన్నారు. మృతుడి తల్లి నాగరత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

యువకుడి మృతి


ఆంజనేయులు మృతదేహం

తాడిపత్రి, డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): పామిడి మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు (31) రైలులో ప్రయాణిస్తూ సోమవారం మృతి చెందాడని రైల్వే ఎస్‌ఐ నాగప్ప తెలిపారు. ఆయన తెలిపిన మేరకు అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రవిచంద్ర, రమణమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు సంజీవరాయుడు తిరుపతిలో బార్బర్ పని చేస్తుండగా, రెండో కుమారుడైన ఆంజనేయులు అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరులో బార్బర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇంటికి వస్తున్నానని తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పాడు. ఈక్రమంలోనే తిరుపతి నుంచి హుబ్బళ్లికి వెళ్లే రైలు ఎక్కాడు. ఆర్ఎస్ కొండాపురం రైల్వేస్టేషన్ దాటిన తర్వాత కూర్చొన్న సీటులోనే స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన ప్రయాణికులు తాడిపత్రి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. తాడిపత్రి రైల్వేస్టేషన్ రాగానే అంబులెన్స్‌లో ఆంజనేయులును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి ఇంకా పెళ్లి కాలేదని తెలిపారు.

ఆగిన అభివృద్ధి..!

◆ పూర్తికాని ఆర్‌బీకే, ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణాలు
◆ బిల్లులు మంజూరు చేయని గత ప్రభుత్వం
◆ మూడేళ్లుగా ఇదే దుస్థితి.. పట్టించుకోని అధికారులు



రేగాటిపల్లిలో పిల్లర్లకే పరిమితమైన విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణం

ధర్మవరంరూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలకు గ్రామ సచివాలయాలు, రైతుభరోసా, గ్రామీణ ఆరోగ్యకేంద్రాల భవనాలను మంజూరు చేసింది. ఈ భవన నిర్మాణాలకు పంచాయతీ రాజ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో ఉపాధిహామీ నిధులతో నిర్మించాల్సి ఉంది. వీటి నిర్మాణానికి మూడేళ్ల క్రితం నాటి వైసీపీ పాలకులు ఎంతో ఆర్భాటంగా భూమి పూజ చేశారు. అయితే వీటిలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, రైతుభరోసా కేంద్రాల నిర్మాణ పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. మూడేళ్లుగా పిల్లర్లకు, గోడలకు పరిమితయయ్యాయి. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఈ నిర్మాణాలను వదిలేసినట్లు సమాచారం. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. అరకొరగా నిర్మించిన నిర్మాణాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ధర్మవరం మండలంలో 14



మల్కాపురంలో గోడలకే పరిమితమై ఆర్‌బీకే భవనం

ఆర్‌బీకేలు, ఎనిమిది విలేజ్ క్లినిక్‌లు మంజూరయ్యాయి. ఒక్కో ఆర్‌బీకేకు రూ.21.80 లక్షలు, ఒక్కో విలేజ్ క్లినిక్‌కు 17.50 లక్షలతో నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. నిర్మాణాలు ప్రారంభించినా.. వాటికి నిధులు విడుదలలో ఆలస్యం కావడంతో ఆ నిర్మాణాలను కాంట్రాక్టర్లు ఆపేశారు. రేగాటిపల్లిలో రెండేళ్ల క్రితం ఆర్‌బీకే, విలేజ్ క్లినిక్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. పిల్లర్ల వరకు వచ్చిన నిర్మాణం ఆగిపోయింది. అదేవిధంగా మల్కాపురంలో ఆర్‌బీకే భవనమూ పిల్లర్లకే పరిమితమైంది. దీంతో ప్రజాధనం వృథా అయింది. ఈ భవన నిర్మాణాలు ఎప్పుడు పూర్తి అవుతాయోనని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా నిధులు విడుదల చేసి ఈ భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

నిర్మాణాలు పూర్తి చేయిస్తాం

గ్రామాల్లో ఆర్‌బీకే, విలేజ్ హెల్త్‌క్లినిక్ భవ న నిర్మాణాలు ఆగిపోయినట్లు ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే నిధు లు విడుదల కాగానే ఉన్నతాధికారుల ఆదేశాల మేరక అన్ని భవనాల నిర్మాణా లూ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీరాములు, పంచాయితీరాజ్ డీఈ, ధర్మవరం

స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దుతాం

మంత్రి సత్యకుమార్ యాదవ్



మల్లేనిపల్లిలో డ్రైనేజీని పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్

ధర్మవరం/రూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ధర్మవరాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్య మని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్ అన్నారు. దీనికి పాలకవర్గంతో పాటు ప్రజలు భాగస్వామ్యం కూడా చాలా అవ సర మన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమ వారం మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభం కావాల్సిన మున్సిపల్ బడ్జెట్ సమావేశం గంట ఆలస్యంగా జరిగింది. ఈ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. బడ్జెట్‌కు సంబంధించిన అంచాలను కమిషనర్ ప్రమోద్ కుమార్ వివరించారు. బడ్జెట్‌లో ఈ సారి డ్రైనేజీ, పారిశుధ్యానికి ఎక్కువ నిధులు కేటాయిం చామ న్నారు. మంత్రి మాట్లాడుతూ.... మున్సిపా లిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదా మని, తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున అన్ని సహాయక సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్ర మంలో వైస్‌చైర్మన్ షంషాద్‌బేగం, టీపీఓ విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

● ధర్మవరంలోని మార్కెట్‌యార్డ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రవాణాశాఖ విభాగాన్ని, ఆన్‌లైన్ సేవలను మంత్రి ప్రారంభించారు. ఇక ఇక్కడి నుంచే వాహనాల లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఎల్ఎల్ ఆర్, ఫిట్నెస్, పర్మిట్లు తదితర సర్టిఫికెట్‌లు మంజూరు చేస్తారన్నారు. ఇక నుంచి వీటి కోసం ప్రజలు అనంతపురం, కదిరి, హిందూపురం ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా రవాణా శాఖ కార్యాల యాన్ని సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రవాణాశాఖ మంత్రి రాంప్ర సాద్ రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకా రాలతో ఏర్పాటు చేశామన్నారు. కావున ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

● మా ఊరిమధ్య ఉన్న మురుగుకాల్వలో నీరు సరిగా వెళ్లడం లేదని, దీంతో దుర్వాసన, దోమ లతో ఇబ్బందులు పడుతున్నామని మండ లంలోని మల్లేనిపల్లి గ్రామస్థులు మంత్రికి, టీడీ పీ ఇన్‌ఛార్జ్ పరిటాలశ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం వారు ఆ గ్రామానికి వెళ్లగా.. ఈ సమస్యను ఆ గ్రామస్థులు వారి దృష్టికి తీసుకె ళ్లారు. మురుగునీరు ఊరి బయటకు వెళ్లేందుకు అధికారులతో చర్చించి సమస్య పరిష్కారిస్తా మని వారు హామీ ఇచ్చారు.

● భూములు కోల్పోయిన తమకు నష్టపరి హారం అందేలా చూడాలని మండ లంలోని తుంపర్తి గ్రామానికి చెందిన రైతులు మంత్రికి వినతి పత్రం అందజేశారు.

● మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న కం టింజెంట్ ఆయాలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజే శారు.

● ధర్మవరం బీజేపీ కార్యాలయంలో మంత్రిని పద్మశాలీయ సంఘం జిల్లా అధ్యక్షుడు పుత్తారు ద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జింకానాగభూషణం ఘనంగా సన్మానించారు.

● ధర్మవరంలో జనవరి 12న నిర్వహించే ఏపీ యూడబ్ల్యూజే మినీమహాసభకు హాజరుకా వాలని మంత్రికి ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఆహ్వానించారు.

రైతుసంఘం నాయకుల అరెస్టు



పోలీస్‌స్టేషన్ ఎదుటే నిరసన చేస్తున్న రైతుసంఘంనాయకులు

ధర్మవరం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఓ కాపీలను స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద రైతు సంఘం నాయకులు సోమవారం దహ నం చేయడానికి ప్రయత్నించగా.. టూటౌన్ సీఐ రెడ్డప్ప సిబ్బంది వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, జిల్లా అధ్యక్షుడు జంగా లపల్లి పెద్దన్న మాట్లాడు తూ... అరెస్టులకు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కేంద్రం ఈ జీఓలను రద్దుచేయకపోతే మరింత ఉధృతంగా ఉద్యమాలు చేస్తామ న్నారు. స్టేషన్ ఎదుటే నిరసన చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జేవీ రమణ, మారుతి, కాటమయ్య, బాల కృష్ణ, మహదేవ్, అయూబ్‌ఖాన్, ఆదినారాయణ, హరినారాయణ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి సింహతోరణం అందజేత



సింహతోరణం

ఓబుళదేవరచెరువు, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎం.కొత్తపల్లిలో అయ్యప్ప రథోత్సవం సందర్భంగా మండలంలోని నల్లగుట్లపల్లికి చెందిన చిన్నప్పరెడ్డి స్వామివారి మూలవిరాట్‌కు పంచలోహ సింహతోరణం అందించారు. ఈ సంద ర్భంగా బెంగుళూరుకు చెందిన గురుస్వా ములు స్వామి వారికి దాన్ని అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చినట్లు ఆలయ సంక ల్పకులు పచ్చర్ల అంజనేయులనాయుడు తెలిపారు. రథోత్స వం సందర్భంగా మాలధారులకు చిన్నప్ప రెడ్డి కుటుంబ సభ్యులు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు నిజాం, ఆలయ సేవకులు పాల్గొన్నారు.



టీడీపీలోకి ఆహ్వానిస్తున్న పరిటాల శ్రీరామ్

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

ధర్మవరం రూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని గరుడం పల్లిలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. సోమవారం అనంతపురం లోని పరిటాల క్యాంపు కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాలశ్రీరామ్ సమక్షంలో సుమారు 15 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. నరసింహులు, శంకర్‌కుమార్, నాగరాజు, ధర్మతేజ, తిరుపాలు, రామాంజి, మల్లికార్జున, ఈశ్వరయ్య, మన్నీల నరసింహులు, అజయ్‌కుమార్, విశ్వనాథ్, చిన్ననరసింహులుతో పాటు మరికొందరు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మహేష్‌చౌదరి, సర్పంచ్ ముత్యాలప్పనాయుడు, మండల ప్రధానకార్యదర్శి విజయసారథి, పాళ్యం వెంకటేష్, చెలిమి అంజి పాల్గొన్నారు.

కార్పొరేట్ సెలూన్ షాపులు రద్దు చేయండి

కదిరి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ సెలూన్ షాపులకు అను మతులు రద్దు చేసి, తరతరాలుగా కులవృత్తి చేస్తున్న తమను ఆదుకో వాలని నాయీ బ్రాహ్మణులను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆర్డీఓ వీఎస్ శర్మకు వినతిపత్రం అందించారు. కార్పొరేట్ సెలూన్ షాపులతో తమ జీవనోపాధి దెబ్బతింటుందని వాపోయారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో హరిప్రసాద్, ఈశ్వక్రిష్ణ, శివకుమార్, శ్రీనివాసులు, మల్లి, శంకర్, చంద్రశేఖర్, క్రిష్ణ, రామక్రిష్ణ, ఆంజనేయులు, మధుసూధన్, ఈశ్వర్, వెంకటేష్, రమేష్, రాజబాబు, వినయ్‌కుమార్ ఉన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఘనంగా మహా కాలభైరవాష్టమి వేడుకలు

ధర్మవరంరూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మహాకాలభైరవ అష్టమి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కాలభైరవ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమశివుని అంశంగా జన్మించిన భైరవునికి ఏటా జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనవా యితీగా వస్తోందని ఆలయ పూజారి ధనుంజ యాచారి తెలిపారు. ముందుగా ఆల యంలో కాలభైరవున్ని విశేషంగా అలంకరించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. స్వామివారికి భక్తులచే అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. ఉద యం ఆలయం ముందు అఖండ దివ్యజ్యోతి ప్రవేశ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. పెద్దఎత్తున భక్తులు దివ్యజ్యోతిని వెలి గించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం స్వామి వారు రుద్రభైరవ అలంకరణలో దర్శన మిచ్చారు. అనంతరం గోదారంగనాథ మహిళ మండలి కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.





అలంకరణలో కాలభైరవస్వామి, అఖండ దివ్యజ్యోతిని వెలిగిస్తున్న భక్తులు

న్యూస్ బాక్స్ ...

నేడు రెవెన్యూ సదస్సు

నల్లమాడ డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుర మాల సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వ హిస్తున్నట్లు తహసీల్దార్ రంగనాయకులు తెలిపారు. సచివా లయం పరిధిలోని రైతులు, ప్రజలు వారివారి సమస్యలపై విన తులు అందచేయాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు.

అధికారుల డుమ్మా



ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు తహసీల్దార్ ఒక్కరే హాజరైన దృశ్యం

నంబులపూలకుంట, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రతి సోమ వారం తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజాఫిర్యా దుల పరిష్కార వేదికకు అధికారులు డుమ్మా కొడుతు న్నారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవేం ద్రనాయక్ పది గంటలకు, ఎంపీడీఓ అంజ నప్ప 10.30 గంట లకు హాజరయ్యారు. అనంతరం వచ్చిన ఇతర అధికారులు సంతకాలు పెట్టేసి.. వెళ్లిపోయారు. దీనిపై తహసీల్దార్‌ను వివ రణ కోరగా.. తాను గతంలో అధికారులకు పలుమార్లు గ్రీవెన్స్ సేల్‌కు హాజరుకావాలని, అలాగే సమయ పాలన పాటించాలని సూచించానని చెప్పారు.

ఫుట్‌బాల్ పోటీల్లో ధర్మవరం క్రీడాకారుల ప్రతిభ



ప్రతిభ కనబరచిన ధర్మవరం క్రీడాకారులు

ధర్మవరం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): అనంత పురంలోని ఆర్డీటీ క్రీడామైదానంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి అండర్-12 ఫుట్‌బాల్ పోటీల్లో ధర్మవరం జట్టు రన్నర్‌గా నిలి చింది. క్రీడాకారులను ఫుట్‌బాల్ పట్టణ అసోషియేషన్ ప్రెసి డెంట్ రాఘవ, కార్యదర్శి చందు అభినందించారు.

ఎమ్మెల్యేకు సన్మానం

కదిరి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ఇమామ్‌లు, మౌజన్లుకు గౌరవ వేతనం ఇస్తున్నట్లు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ చేయడంపై పట్టణంలో ఇమామ్‌లు, మౌజన్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. కులం, మతం పేరుతో రాజకీయాలు చేసే కాలం పోయిందని, ఇంకా ఆ పేరుతో మభ్యపెట్టాలని చూస్తూ పుట్టుగతులుండవని ఎమ్మెల్యే హెచ్చ రించారు. కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలే బుద్ధిచెబుతారన్నారు.

పాఠశాల ఏర్పాటు చేయండి

ధర్మవరం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): రేగాటిపల్లిలో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలను ఏర్పాటు చేయా లని ఆ గ్రామ టీడీపీ నాయకులు ఆర్డీఓ కార్యాలయ డీఏఓ కతి జన్ కుబ్రాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత టీడీపీ హయాంలో ఆ పాఠశాల ఏర్పాటుకు రేగాటిపల్లిలో భూ మి పూజ చేశారని, అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ పాఠశాలను బత్తిలపల్లిలో ఏర్పాటు చేశారని అన్నారు. రేగా టిపల్లిలోనే ఆ పాఠశాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకో వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీడీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు, టీడీపీ నాయ కులు ఆదినారాయణరెడ్డి, కొండారెడ్డి, అమర్నాథ్‌రెడ్డి ఉన్నారు.

చీనీతోట పరిశీలన

బత్తలపల్లి : మండలంలోని తంబాపురం గ్రామంలో జనసేన నాయకుడు రమణరెడ్డి చెందిన 50 చీనీ చెట్లను రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేసిన విషయం తెల్సిందే. జనసేన ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి సోమ వారం ఆ గ్రామానికి వెల్లి రమణరెడ్డి తోటను పరిశీలించారు. అనంతరం చిలకం సీఐ ప్రభాకర్‌తో మాట్లాడారు.

సాగుభూములకు పట్టాలిప్పించండి

నంబులపూలకుంట : ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూములకు పట్టాలిప్పించాలని సీపీఎం, సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ దేవేంద్రనాయక్‌కు వినతి పత్రం అందించారు. మరి కొమ్మెదిన్నె, వంకమద్ది, ధనియాన్ చెరువు, గౌనకపేట, వెలిచె లమ గ్రామాల్లో సోలార్ ప్రాజెక్టు కోసం సర్వే చేస్తున్నారన్నారు. పూర్వీకుల నుంచి పట్టాలను నోచుకోక అనుభవంలో ఉన్న రైతు లకు డిపట్టాలించిన తరువాతనే సోలా ర్ పనులు చేపట్టేలా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీ ఎం రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సీపీఐ సూర్యనారా యణరెడ్డి, జీవీ రమణ పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లను పీహెచ్‌సీలో ఉంచాలి

నల్లచెరువు: తమను గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా పీహెచ్ సీలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు కవిత ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్లను కోరారు. ఈ మేరకు సోమవారం వారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పీహెచ్‌సీ లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, అంటు వ్యాధులు నివారణ, అనేక వ్యాధులు నిర్మూలన చేయడానికి హెల్త్ అసిస్టెంట్లు అవ సరమన్నారు. ఫీల్డులో హెల్త్ అసిస్టెంట్లు ఉంటే మలేరియా, డెంగ్యూ, డయేరియా అరికట్టే కార్యక్రమంలో కీలక ప్రాత పోషి స్తారన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, సూపర్ వైజర్లు సుధాకర్, రెడ్డెమ్మ, హెల్త్ అసిస్టెంట్లు సూర్యనారా యణ రెడ్డి,శ్రీనివాసులరెడ్డి, నారాయణ, ఏఎన్ఎంలు సరస్వతి, రోజా, యోగీశ్వరీ, రాధాభాగ్యమ్మ పాల్గొన్నారు.

ఎస్కేయూ క్రికెట్ జట్టుకు ఎంపిక



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న శివశంకర్

కదిరి, డిసెంబరు 23 (ఆంధ్ర జ్యోతి): కృష్ణదేవ రాయ యూని వర్సిటీ క్రికెట్ జట్టుకు బ్లూమూన్ డిగ్రీకళాశాల విద్యా ర్థులు సాయి ప్రణీ త్, వెంకటసాయి ఎంపికైనట్లు ఆ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్ సోమవారం తెలిపారు. అనంతపు రంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో జరి గిన క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభచాటారన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న సాయిప్రణీత్ రెండు శతకాలతో పాటు బోలింగ్‌లో ప్రతిభ కనబరచారన్నారు. డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి వెంకట సాయి, రెండు అర్ధ సెం చరీలతోపాటు బోలింగ్‌లో రాణించార న్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, పీడీ రాఘవేం ద్రరెడ్డి, అధ్యాపకులు చంద్రశేఖర్, విద్యార్థులు అభినందించారు.



తూము ద్వారా వస్తున్న నీరు

తెరుచుకున్న తూములు

కొత్తచెరువు, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు బుక్కపట్నం చెరువు తూములు తెరుచుకున్నాయి. తూములు చెడిపోవడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడేవారు. దీనిపై ఆంధ్ర జ్యోతి సోమవారం ఓ కథనాన్ని ప్రచురించింది. స్పందించిన సాగు నీటిసంఘం అధ్యక్షుడు పీవీ నవీన్‌కుమార్, పీవీ ప్రభాకర్, రైతులు రూ.40 వేలు ఖర్చు చేసి బోరుగ్యాస్ ద్వారా తూములో పేరుకుపో యిన మట్టి, రాళ్లను తొలగించారు. దీంతో బండరాళ్లు సైతం బయ టకు రావడంతో తూములు తెరచుకున్నాయి. కాలువలకు సాగునీరు పారుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు పెరుమాళ్లగారిమధు, వెంకటాచలపతి, రాజప్ప, కమిటీ చెన్న కేశవులు, నీరుగట్టి నరసింహులు, కెంపుల సంజీవ్, బాబు పాల్గొ న్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్



రైయిన్‌బో పాఠశాలలో సెమీ క్రిస్మస్ సంబరాలు

ఓబుళదేవరచెరువు, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేమారెడ్డిపల్లి వద్ద రైయిన్‌బో పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు కరస్పాండెంట్ జయసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు శాంటాక్లాజ్, ఏంజెల్ వేషధారణలో సం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలకేంద్రంలోని అంగన్ వాడీ-3లో చిన్నారులు సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకు న్నారు. అనంతరం చిన్నారులకు అంగన్‌వాడీ కార్యకర్త ఆశీర్వాదమ్మ మిఠా యిలు పంచారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సహాయకులు బేబీ, వార్డు మాజీ సభ్యురాలు టీఎం రాజకుమారి పాల్గొన్నారు.

స్తంభించిన ట్రాఫిక్



ఆగిన వాహనాలు

నంబులపూలకుంట, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మం డలకేంద్రంలో దిగు వపల్లికి వెళ్లే రహ దారి సమీపంలో రాక పోకలు గంట సేపు స్తం భించాయి. రోడ్డు ఇరుకుగా ఉండ డంతో పాటు... రోడ్లపై తోపుడుబండ్లు ఉండటంతో వాహనదారులు, పాదచా రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండు బస్సులు ఒకదానికి వెనుక ఉన్న సమ యంలో, ఎదు రుగా ఒక లారీ రావడంతో దాదాపు గంట సేపు ట్రాఫిక్ స్తంభించింది.

చేనేత కార్మికుడి దీక్షకు మద్దతు



సంఘీభావం తెలుపుతున్న ఎన్‌బీకే ఫ్యాన్స్

ధర్మవరం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి స్వర్గీ య నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని చేనేత కార్మికుడు బీఎల్ నరసింహులు కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అతను చేపట్టిన సంకల్ప మండల దీక్ష సోమవారానికి మూడో రోజుకు చేరింది. ధర్మ వరం పట్టణ ఎన్‌బీకే ఫ్యాన్స్ ఈశ్వరయ్య, లెజెండ్ నారాయణ స్వా మి, కత్తేనాగరాజు, దాసరి శ్రీనివాసులు,పోతుకుంట ఓబుళేశు, ఆర్డీసీ సూరీడు, ప్రభాకర్, సుదాకర్, హరి దీక్షకు సంఘీభావం తెలిపారు.

ఉర్దూ కాంప్లెక్స్‌లు కొనసాగించాలి

కొత్తచెరువు: ఉర్దూ కాంప్లెక్స్‌లను యథావిధిగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్పకు రూటా, ఏపీటీఎఫ్ నాయకులు సోమ వారం స్థానిక డీఈఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అంద జేశారు. ఉర్దూ కాంప్లెక్స్‌లను కొనసాగించకపోతే ముస్లీం మైనార్టీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడతారన్నారు. పాఠశా లలను విలీనం చేయడం వల్ల ఉర్దూ బోధించేందుకు ఇబ్బందులు తలెత్తుతా యన్నారు. కావున ఉర్దూ కాంప్లెక్స్‌లను యథావిధిగా ఉంచేలా చర్య లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూటా జిల్లా అధ్యక్షుడు సమీఉల్లా, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్ర, ఈశ్వరప్ప, ముజుబుర్ రహిమాన్, గంగాద్రి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా బ్రహ్మచైతన్య ఆరాధనోత్సవం



జ్యోతులు తీసుకెళుతున్న మహిళలు

లేపాక్షి, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచిసముద్రం గ్రామంలో వెలసిన గోందావళి సద్గురు బ్రహ్మ చైతన్య స్వామి ఆరాధనోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం మహిళలు స్వామికి జ్యోతులను మోసుకెళ్లారు. మంగళవారం స్వామివారి బ్రహ్మ రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రథోత్సవానికి చుట్టుపక్కల గ్రామస్థులతో పాటు కర్ణాటక వాసులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు.

గుడ్డం ఆలయంలో చోరీ

హిందూపురం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపాన గల గుడ్డం రంగనాథస్వామి ఆలయంలో చోరీ అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 21న రాత్రి గుర్తుతెలియని దుండగుడు ఆలయంలోకి ప్రవేశించి, హుండీని పగులగొట్టి, అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లాడు. దీనిపై పూజారి ఫిర్యాదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. దొంగ గుణపంతో హుండీని పగులకొడుతున్న దృశ్యాలు సీసీ టీవీల్లో రికార్డయ్యాయి. వీటి ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీధర్ తెలిపారు. ఇటీవలే గుడ్డం రంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం నిర్వహించారు. భక్తులు కానుకలను హుండీలో వేశారు. ఎంత మొత్తం చోరీ అయిందనేది తెలియదు.

విద్యార్థులకు మోడల్ పేపర్ల పంపిణీ

పెనుకొండ రూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): రొద్దం మండలంలోని కోగిర జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు కమిటీ ఛైర్మన్ గోవిందప్ప వీటిని అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సానిపల్లి గంగాధర్, పోతులయ్య, నరసింహప్ప పాల్గొన్నారు.

చదువుపై ఆసక్తి పెంచుకోవాలి

పరిగి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకోవాలని మోటివేటర్ లక్ష్మీపురం వేణుగోపాల్ రావు పేర్కొన్నారు. కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలలో సోమవారం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు భవిష్యత్తును ఆసక్తికరంగా మలుచుకోవాలని, ఎలాంటి ఒడిదొడుకులనయినా తట్టుకుని చదువుపట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా లెక్కల ఉపాధ్యాయులు అరుణ్‌కుమార్, రామాంజినమ్మ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళిధర్ బాబు, ఎంఈఓ శేషాచలం పాల్గొన్నారు.

మాలధారులకు ముస్లిం అన్నదానం

గోరంట్ల, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దామరవడ్డు అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీ పార్థసారధి సోమవారం ప్రారంభించారు. గోరంట్లకు చెందిన టీడీపీ మైనార్టీ యువనాయకుడు ఉమ్మర్‌ఖాన్ అయ్యప్ప మాలదారులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఎంపీ ఆలయంలో పురోహితులు మేఘనాథ్‌శర్మ నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. మాలధారులకు భోజనం ఏర్పాటు చేసిన ఉమ్మర్‌ఖాన్‌ను ఎంపీ అభినందించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పరిగి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్స్, టింబర్స్ యూనియన్ సభ్యులు సోమవారం సేవామందిరంలోని ప్రశాంతి ఆనాథ ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు కాపుచెట్ల సంజీవరాయప్ప మాట్లాడుతూ తమ యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా పలు అనాథాశ్రమాలు, రోడ్డు పక్కన ఉండే యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మొహసీన్, షబ్బీర్, మునీర్, రాజా, కలీం, వెంకటరామిరెడ్డి, చిక్కప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన ఉండాలి

అగళి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టాలపై అవగాహన ఉండాలని ప్రిన్సిపాల్ జాఫర్ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవంలో భాగంగా సోమవారం స్థానిక ఏపీ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా మోసపోవడానికి అవకాశం ఉండదని తెలిపారు. మోసపూరిత ప్రకటనలపై జాగ్రత్త వహించాలని, ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని, తయారు తేదీని పరిశీలించాలని తెలిపారు.

పాముకాటుతో రైతుకు అస్వస్థత

గోరంట్ల, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలిమిపల్లికి చెందిన రైతు నరసింహప్ప సోమవారం పాముకాటుతో అస్వస్థత చెందారు. నరసింహప్ప వరి పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, డాక్టర్ వినోద్‌కుమార్ ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం పుట్టపర్తికి తరలించారు.

కల్లూరులో రెవెన్యూ సదస్సు

లేపాక్షి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసం సోమవారం కల్లూరులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో మొత్తం పది అర్జీలు అందినట్లు తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు.

తూకాలు సక్రమంగా ఉండాలి

పెనుకొండ టౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో లబ్ధిదారులకు అందించే బియ్యం పంపిణీలో తూకాలు సక్రమంగా ఉండాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ అధికారి శంకర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్‌షాపులకు సంబంధించి వేయింగ్ మిషన్లను పరిశీలించి తూకాలు సరిచేసి సీల్ వేశారు. ప్రతి ఒక్కరూ వేయింగ్ మిషన్లకు సీలు వేయించుకోవాలన్నారు. కార్డుదారుల నుంచి తూకాలు సక్రమంగా వేయలేదని ఫిర్యాదులు వస్తే స్టోర్ డీలర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీటీ ప్రభావతి పాల్గొన్నారు.



వేయింగ్ మిషన్లను పరిశీలిస్తున్నఅధికారులు

వనం వదిలి జనంలోకి..

- అడవి నుంచి పల్లెల్లోకి వన్యప్రాణులు
- ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్న వైనం
- రక్షణ కల్పించని అటవీశాఖ



చిలమత్తూరు సమీపంలోని పొలాల్లో జింకలు, ప్రమాదంలో మృతి చెందిన నెమలి, జింక (ఫైల్)

చిలమత్తూరు, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): వన్యప్రాణులు వనం వదిలి జనంలోకి వచ్చేస్తున్నాయి. జనాలంటే భయం వీడి ధైర్యంగా పల్లెల్లోకి అడుగులేస్తున్నాయి. అడవిలో ప్రశాంతంగా జీవించాల్సిన వన్య ప్రాణులు జనావాస ప్రాంతాల్లోకి రావడంపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఒక పక్క జనంలోకి వస్తున్న జంతువులు, పక్షులతో పంటలకు నష్టం జరుగుతుండగా.. మరో వైపు వన్యమృగాలతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బయటికి వెళుతున్నారు. చూద్దామన్నా కనపడని జింకలు, నెమళ్లు, కుందేళ్లు, కొండచిలువలు ఇప్పుడు ఇంటి గడపవరకు వచ్చేస్తున్నాయి. పంట పొలాల్లో వీటి దండు ఎక్కువైపోయి తీవ్ర నష్టం జరుగుతోంది. మండలంలో ఏ ప్రాంతంలో చూసినా వందల సంఖ్యలో ఉంటున్నాయి. జీవాల వెంట మనుషులు ఉన్నా ఏ మాత్రం జంకు లేకుండా వాటితో కలిసి చీకటి పడే వరకు మేత మేస్తున్నాయి. మండలంలో సుమారు 5 వేల ఎకరాల పైనే ఎర్రకొండ అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అడవిలో జింకలు, నెమళ్లు, అడవి పందులు, కుందేళ్లు ఎక్కువగా ఉంటున్నాయి. వీటి కోసం కర్ణాటకకు చెందిన వేటగాళ్లు వేటకు వస్తున్నారు. వారి తాకిడికి తట్టుకోలేక ఊళ్లలోకి వస్తున్నాయని జీవాల కాపరులు చెబుతున్నారు. ప్రధానంగా అడవి పందులు, జింకలు, కుందేళ్ల మాంసానికి గిరాకీ ఎక్కువగా ఉంది. జంతువులను వేటాడే తరుణంలో భయభ్రాంతులకు గురిచేసే విధంగా పేలుడులు జరుపుతున్నారు. ఆ సమయంలో వన్యప్రాణులు ప్రాణాలు కాపాడుకోవడానికి వేరే ప్రాంతానికి వెళుతున్నాయి. ఈ సందర్భంలో అవి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నాయి. లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో ఎక్కువగా జాతీయ రహదారిపై ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల చిలమత్తూరులో ఆరు నెలల నెమలి ద్విచక్రవాహనం ఢీకొనడంతో మృతి చెందింది.

అటవీ ప్రాంతాల్లో కనపడని వసతులు

చిలమత్తూరు మండలంలో ఉన్న 5 వేల ఎకరాలను అటవీ భూమిగా ప్రభుత్వం రిజర్వు చేసింది. దాంతో ఈ ప్రాంతంలో వన్య ప్రాణులు తలదాచుకుంటున్నాయి. అడవిలోనే సురక్షితంగా జీవించడం కోసం ఆ శాఖ తగిన ఏర్పాట్లు చేయడంలో విఫలమయింది. వేటగాళ్ల నుంచి రక్షణ, చెట్ల సంరక్షణ, పేలుడు శబ్దాలు లేకుండా చూడటం వంటి చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా ఎలాంటి చర్యలు కనపడలేదు. చెట్లను నరికేస్తున్నా, అటవీ ప్రాంతానికి ఆనుకొని క్వారీల్లో బండరాళ్లను పెద్ద పెద్ద శబ్ధాలతో పగులుకొడుతున్నా, వేటగాళ్లు యథేచ్ఛగా వేటను కొనసాగిస్తున్నా స్పందించలేదు. దాంతో వన్యప్రాణులు ప్రాణ భయంతో జనవాసాల్లోకి పరుగులు తీస్తున్నాయి. అడవిలో జీవించాలంటే వాటికి అవసరమైన వసతులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

చదువుతో పాటు సంస్కారం ముఖ్యం



ప్రతిభ చాటిన విద్యార్థులతో జిల్లా అదనపు కోర్టు న్యాయాధికారి శైలజ

హిందూపురం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): పోటీ ప్రపంచంలో ప్రస్తుతం విద్యార్థులు చదువుకోసం వెంపర్లాడుతున్నారని, కానీ చదువుతోపాటు సంస్కారం ఎంతో ముఖ్యమని జిల్లా అదనపు కోర్టు న్యాయాధికారి కంపల్లె శైలజ పేర్కొన్నారు. సోమవారం ఎస్‌డీజీఎస్ కళాశాల, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ అంశాలపై విద్యార్థులకు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన న్యాయాధికారి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయరాదన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువు సమాజానికి వెలుగునిస్తుందని అన్నారు. చదువు ఉద్యోగం కోసం కాకుండా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థి దశలోనే చాలా మంది చెడు వ్యసనాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు రాజశేఖర్, న్యాయవాదులు శ్రీనివాసరెడ్డి, సుదర్శన్, కళావతి, సంతోష్‌కుమారి, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

కొత్తూరు రైతుల సమస్య పరిష్కరిస్తా : ఎంపీ



ఎంపీకి భూ సమస్యను వివరిస్తున్న రైతులు

పెనుకొండ, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కొత్తూరు భూ సమస్యను సామరస్యంగా పరిష్కరించి ఇరువర్గాల రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి పేర్కొన్నారు. సోమవారం పెనుకొండకు వచ్చిన బీకే పార్థసారథి తన కార్యాలయంలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామం వడ్డెర కులానికి చెందిన రైతులు, వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ఎంపీని కలిసి మాట్లాడారు. కొత్తూరు గ్రామంలో భూస్వామి దివంగత కదిరి పద్మనాభరావుకు చెందిన భూములను గ్రామానికి చెందిన వడ్డెర కులస్థులు నాగరాజు, గంగప్ప, హనుమంతు, మరికొందరు రైతులు గత 30 ఏళ్లుగా సాగుచేసుకుంటున్నారన్నారు. ఆ భూములను పద్మనాభరావు కుమారుల నుంచి కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు లోచర్ల మాజీ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి వచ్చి ఆ భూములను తాను కొన్నానని పొలాల్లోకి రావద్దన్నారని తెలిపారు. మాజీ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తాను ఎవరి భూములను ఆక్రమించుకోలేదన్నారు. పద్మనాభరావు కుమారుల నుంచి 63 ఎకరాల భూమిని కొని రిజిష్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. ఇరువురు చెప్పిన సమస్యలు విన్న ఎంపీ త్వరలో అందరితో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కురుబవాండ్లపల్లి వైసీపీ సర్పంచ్ నాగమూర్తి ఆదివారం టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం స్థానిక ఎంపీ కార్యాలయంలో పార్థసారథిని కలిసి పుష్పగుచ్చాలు అందించారు.

వాహనాల అద్దె చెల్లించాలని ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన వాహన యజమానులు, డ్రైవర్లు

మడకశిర టౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల సమయంలో తమ వాహనాలను ఉపయోగించుకొని అద్దె చెల్లించలేదని సోమవారం యజమానులు, డ్రైవర్లు మడకశిర తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. గతంలో ఎన్నికల సమయంలో ఉన్న అధికారి తప్పుడు బిల్లులతో డబ్బులు స్వాహా చేయాలని కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా వాహనాలను అధికారులు ఉపయోగించుకొన్నారని, మొత్తం 33 వాహనాలకు రూ.5.20 లక్షల నగదు తమకు అద్దె చెల్లించాల్సి ఉందన్నారు. కానీ అప్పటి అధికారి హిందూపురంలో 8 వాహనాలు మడకశిరలో ఎన్నికల విధులకు ఉపయోగించినట్లు డబ్బులు డ్రా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వాహనాలకు సంబంధించిన వివరాలను వారు చేతపట్టుకొని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తహసీల్దార్ కరుణాకర్‌ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని విన్నవించా రు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని ఆయన హామీ ఇవ్వడంతో శాంతించారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు



సిద్ధమవుతున్న సీ అండ్ ఐజీ మిషన్ చర్చి, ప్రత్యేక ఆకర్షణగా క్రీస్తు విగ్రహం

హిందూపురం అర్బన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ వేడుకలకు హిందూపురంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. ఈనెల 25న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాయలసీమలోనే అతి పెద్దదైన సీఅండ్‌ఐజీ మిషన్ చర్చిని విద్యుత్ దీప కాంతులతో ముస్తాబు చేశారు. విద్యానగర్‌లోని న్యూజెరూసలేం చర్చిలో చిన్నారులకు క్రిస్మస్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. పిల్లలు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. చర్చి ప్రాంగణంలో ఏసు ప్రభువు రెండు చేతులు పైకి లేపి పిలుస్తున్నట్లు ఉన్న విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సమస్యలపై జేడీఎస్ ర్యాలీ



ర్యాలీగా వస్తున్న జేడీఎస్ నాయకులు, కార్యకర్తలు

పావగడ, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): తాలూకా వ్యాప్తంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ జేడీఎస్ పార్టీ నాయకులు సోమవారం గుజినేడు గ్రామం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుజినేడు గ్రామ వసతి పాఠశాలలో ప్రహరీ లేక కొన్ని సంవత్సరాల నుంచి విద్యార్థులు అడవి జంతువులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పావగడ తాలూకా వ్యాప్తంగా గుంతల మయంగా మారిన రోడ్లతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని, పలు ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయన్నారు. గుజినేడు గ్రామం నుంచి పాదయాత్రగా వచ్చి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేడీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.తిమ్మారెడ్డి, తాలూకా అధ్యక్షుడు ఈరన్న, నాయకులు సాయిసుమన, అంబికా, గంగాధర్‌నాయుడు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు సన్మానం

పావగడ, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజవంతి రైతు సంపర్క కేంద్రంలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులను సన్మానించారు. రైతు సంఘం నాయకుడు పూజారప్ప మాట్లాడుతూ.. అన్నం పెట్టే రైతు, దేశాన్ని కాపాడే సైనికుడు ప్రతి భారతీయుడికి రెండు కళ్ల లాంటి వారని అన్నారు. నిజమైన సెలబ్రిటీలు అంటే సినిమా హీరోలు, క్రికెటర్లు కాదని రైతులు, సైనికులే నిజమైన హీరోలు అని తెలిపారు.

కబ్జా చేసిన స్థలాలను పేదలకు పంచాలి

గోరంట్ల, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మండల కాంప్లెక్సు వద్దగల ప్రభుత్వ లేఅవుట్‌లో కబ్జాకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకుని, పేదలకు పంచాలని కార్మిక సంఘం నాయకులు తహసీల్దార్ మారుతిని సోమవారం కోరారు. సర్వేనెంబర్ 271-2,4 లోని ప్రభుత్వ స్థలంలో రాజకీయ పలుకుబడి కలిగిన వారు, ఆర్థికంగా ఉన్న వారు పెద్ద ఎత్తున ఇళ్లు నిర్మించుకున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఇ ళ్లలేని పేదలు వందలాదిమంది దరఖాస్తులు చేసుకున్నా పట్టాలివ్వలేదన్నారు. స్థలాన్ని స్వాధీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని వినతిపత్రం అందించారు.

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు: డీఎస్పీ



వాహనదారులతో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

గోరంట్ల, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): వాహనదారులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమవారం జాతీయ రహదారిలోని పాలసముద్రం కూడలి వద్ద ద్విచక్రవాహనదారులకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. సాయంత్రం 5 గంటల సమయంలో అరగంటపాటు రోడ్డుపై వాహనాలను తనిఖీ చేయగా, హెల్మెట్ లేని వాహనాలు మూడువందలు పట్టుబడ్డాయి. వారందరిని రోడ్డుపక్కన సమావేశ పరచి, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరించారు. హెల్మెట్ ధరించకపోవడంతో రూ. 1000 జరిమాన విధించారు. ఒకే ఆటోలో 16 మంది కిక్కిరిసి వెళ్తుతుండడంతో వారిని డీఎస్పీ మందలించారు. కార్యక్రమంలో గోరంట్ల, పెనుకొండ సీఐలు శేఖర్, రాఘవన్, సోమందేపల్లి ఎస్‌ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేలైన్ నిర్మాణం పూర్తిచేయాలి



కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న కాలవ, గుండుమల

మడకశిరటౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం-తుమకూరు రైల్వే లైన్ నిర్మాణం పూర్తి చేయాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి కోరారు. సోమవారం కర్ణాటకలోని తుంకూరులో క్యాంపు కార్యాలయంలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఏఎన్‌ఎం ఆత్మహత్యాయత్నం

పరిగి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊటకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న తేజవతి సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వైద్యాధికారి రూబి తెలిపిన వివరాల మేరకు.. పైడేటి గ్రామంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న తేజవతిపై అదే గ్రామంలో ఆశ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న గీత సోమవారం సీఐటీయూ నాయకులతో కలిసి ఏఎన్ఎం తేజవతి, ఎంఎల్‌హెచ్‌పీ కవిత మూడు నెలలుగా తనను వేధిస్తున్నారని తహసీల్దార్ హసీనాసుల్తానాకు వినతిపత్రం అందించారు. విషయం తెలుసుకున్న తేజవతి ఆసుపత్రిలోనే విషద్రావకం సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. వెంటనే స్పందించిన ఆరోగ్య సిబ్బంది చికిత్సలు చేయడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. డాక్టర్ స్వరూపరెడ్డి సమాచారంతో ఆసుపత్రికి చేరుకున్న ఎస్ఐ రంగడు యాదవ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్, ఎస్ఐ సమక్షంలో వైద్యులు స్వరూపరెడ్డి, నవీన, రూబీ, సురేష్ సమస్యను తెలిపారు. మనస్పర్థలు లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని తహసీల్దార్ ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



డ్రైవర్లకు మొహం కడిగిస్తున్న పోలీసులు

పెనుకొండ టౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లను తెల్లవారుజామున అప్రమత్తం చేయడానికి స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమానికి జాతీయ రహదారిపై పెద్దఎత్తున నిర్వహించామని డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుజామున ఎస్ఐ వెంకటేశ్వర్లు 44వ జాతీయ రహదారి శ్రీకృష్ణదేవరాయల వైజంక్షన్ వద్ద అనంతపురం, బెంగళూరు వైపు వెళ్లే వాహనాలను ఆపి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి డ్రైవర్లకు నిద్రమత్తు నుంచి కోలుకునే విధంగా చెంబు నీళ్లతో మొహం కడిగించి పంపారు. సోమందేపల్లి వద్ద జాతీయ రహదారిపై కూడా వాహనాలను ఆపి ఫేస్ వాష్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్ఐ రంగడు పేర్కొన్నారు. అనంతరం డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

రైతుకు నిండా మోసం..

తూకాల్లో వ్యాపారి మాయాజాలం.. ఆట కట్టించిన అధికారులు



కేసు నమోదు చేస్తున్న అధికారులు

పరిగి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న రైతుకు తూకాల్లో మోసం చేస్తున్న వ్యాపారిని తూనికలు, కొలతల శాఖాధికారులు సోమవారం అరెస్టు చేశారు. మండలంలోని శ్రీరంగరాజులపల్లికి చెందిన మొక్కజొన్న వ్యాపారి గోపాల్ రైతుల వద్ద మొక్కజొన్న కొనుగోలులో మోసం చేస్తున్న విషయాన్ని గమనించి పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్‌కు సమాచారం అందించారు. స్పందించిన ఆయన హిందూపురం తూనికలు, కొలతల సీఐ శివశంకర్‌ను తనిఖీ చేయాలంటూ ఆదేశించారు. సోమవారం లీగల్ మెట్రాలజీ సీఐ ఘటనా స్థలానికి చేరుకుని, పరిశీలించారు. రైతు రాజేష్ వద్ద నుంచి 47 క్వింటాళ్ల మొక్కజొన్నను వ్యాపారి కొనుగోలు చేశాడు. అక్కడ ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్‌లో తూకం చూస్తే 60 కేజీల మొక్కజొన్నకుగాను 54 కేజీలు మాత్రమే చూపుతోంది. దీంతో వ్యాపారి గోపాల్‌ను అదుపులోకి తీసుకుని, స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. అతడిపై కేసు నమోదు చేశారు. తూకం వేసిన స్కేలును సీజ్‌చేశారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

గోరంట్ల, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రత్న సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. హిందూపురం పర్యటన ముగించుకుని, పుట్టపర్తికి వెళుతూ మార్గమధ్యంలో ఆమె గోరంట్ల స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి నేరాల వివరాలు, వాటి పరిష్కారంపై ఆరా తీస్తూ సీఐ శేఖర్‌తో చర్చించారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై మాట్లాడారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల గోరంట్ల స్టేషన్ నుంచి ముగ్గురు పోలీసులు వీఆర్‌కు బదిలీ అయిన నేపథ్యంలో ఎస్పీ తనిఖీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు : సీఐ

మడకశిరటౌన్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలో చోరీలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు సమష్టిగా కలిసి ముందుకు వెళదామని సీఐ రాగి రామయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యాపారులు, వర్తకులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల దొంగతనాలు వరుసగా జరగడం, అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పట్టణంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేద్దామని, అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు.

ఘనంగా అమ్మాజీ జలధి ఉత్సవాలు

అగళి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని హళ్లికెర దేవరహళ్లిలో వెలసిన అమ్మాజీ ఏళుమందమ్మ జలధి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో ఊరేగింపుగా నీటి కట్టవద్దకు తీసుకెళ్లి శుద్ధిచేసి వివిధ పూలతో అలంకరించారు. భక్తి శ్రద్ధలతో మహిళలు హారతులు మోస్తూ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అమ్మవారిని సాయంత్రం దేవాలయంలో చేర్చారు.

ఆధార్ సెంటర్లను పెంచాలి

మడకశిర రూరల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): అపార్ నమోదులో ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఆధార్ సెంటర్లను పెంచాలని మున్సిపల్ కమిషనర్ రంగస్వామి.. ఎంపీడీఓ సోనియాబాయికి వినతి పత్రాన్ని ఇచ్చినట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నాయని, అపార్ కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మరికొన్ని ఆధార్ సెంటర్లను పెంచాలని కోరారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 57 శాతం మాత్రమే పూర్తిచేశారని తెలిపారు. రెండు ఆధార్ సెంటర్ల మాత్రమే ఉండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.